క. అనినిదుర లేపి చెప్పిన, జననియు నిజమందిరంబు శయ్యాతలమున్
కన...గరత్నకీలిత, కనకమయంబగుటఁ జేసి కడు వెరగందెన్.

గీ. మణివిభూషితమగు నిజ తనువు జూచి,
మహితధనరాశిచే నొప్పు గృహము జూచి
స్వర్ణమణిదీప్తమైన ఖట్వంబు జూచి,
యిది యపూర్వంబటంచు నెమ్మది లచె..   వ. అప్పుడు.

శా. మ్రాతండోడ్క్యానివచ్చి తత్సుతుడు శుంభద్రత్నసౌధంబునై
చేతస్తోషదమై సువర్ణకలశశ్రీమంతమై కాంతమై
శీతాహార్యసమున్నతంబగుచు లక్ష్మీమందిరంబైన యా
భూతేశాలయ మొప్పఁ జూచె చనటన్ బూర్ణప్రమోదంబునన్॥

క॥ గోపికయు వెఱఁగు నొందుచు, భూపాలుని కడకు జేరి పురహరభవన
వ్యాపారము నిజతనయా, లాపంబులు విన్నవించె లాలితఫణితిన్॥   చి

సీ. ఆవార్త విన్నంత యాశ్చర్యమును జెంది శంభుపూజామహోత్సవము విడి
శీఘ్రింబుగాఁ చంద్రసేన మహారాజు పరివారసహితుఁడై యరుగుదెంచి
దివ్యమాణిక్యదేదీప్యమానంబైన యంబికారమణు దేవాలయంబు
నందు కాంచనమయంబగు రత్నవేదికాస్థలమునఁ బీఠ మధ్యమున వెలసి
బాలభానుస్ఫురత్కాంతిపరిఢవిల్ల, నఖిలజనచిత్తలోచనాహ్లాదమగుచు
పూర్ణవిభవాభిరామమపూర్వమైన, కనకమణిమయదివ్యలింగంబుఁ గాంచె॥

క॥ దానిని విని పౌరులందఱు, మానుగఁ జనుదెంచి హర్షమగ్నాత్మకులై
యానూతనశివలింగము, నానిశివీక్షించి రద్భుతాధృతమతులై॥

గీ॥ ఇట్లు వీక్షించి సాష్టాంగ మెరయ భక్తి, పూర్వకంబుగ నభిషేకమూలబిల్వ
పూజనంబులు కీర్తనంబులు జేయుఁ, చుండిరా రేయి భూపాలయుక్తంబుగ

వ॥ ఇవ్విధంబున నితరవ్యాపారంబులు మాని పౌరజనపరిపూరనమే
తంబుగా నమ్మహీవల్లభుండు ప్రహృష్టాంతరంగుడై భుజంగాభరణంబైన
యమ్మహాలింగంబునకుఁ బూజామహోత్సవంబు నలుపుచుండె నంత॥

క॥ ఆసరవికిని దత్పుర, భూనాయకులకును సంధిపొసఁగించుటకై
తానరుగుదెంచె నోయన, భానుఁడుదోతెంచెనపుడు బ్రాగ్భాగమునన్॥

ఉ॥ కూరిమి చంద్రసేననృపకుంజరుపట్టనమందు నొక్కయా
భీరకుమారుఁ డాటలకు బీమనమర్చనఁ జేయుచుండని
ష్కారణలీలఁ గన్పడిరయే శంకరుమందిర మంచు నానృపుల్

జారులు దెల్పఁగా విని బృశంబుగ విస్మయమందిరందఱున్॥

ఉ॥ ఈవిభు సంగరంబున జయింపఁగ రాదు మహానుభావుఁడున్
దైవబలాభిరాముఁడును దారయుతుండు విశిశ్చితాత్ములై
యావసుధీశులందఱు రహస్యమునన్ గుమిగూడి వీనితో
నేవిధినైన నిష్ఠమతి నేర్పడ నుండుదమంచు నెంచుచున్॥

క॥ ధీయుతులనతిగంభీరుల, నారయ నయానయవిచారవిచారులను మహా
దారులఁ జారులఁ గనుగొని, యారాజకుమారులిట్లు ఆనిరిమయ్యెన్॥

క॥ శ్రీహరుఁడు సాక్షిగనుమా, వాహనములు నాయుధములు వర్జించి మహా
స్నేహమున భవత్పురికిన్, సాహసకృత్యములు మాని చను దెంతు మొగిన్

క॥ ఈవృత్తాంతము మీరా, భూవిభునకుఁ జెప్పిరండు పొండని పనుపం
గా వచ్చిరపుడు చారులు, వేవేగ మె చంద్రసేనవిభుసన్నిధికిన్॥

ఉ॥ వచ్చి నృపాలచంద్రునకు వందనకృత్యములాచరింపుచున్
ముచ్చికజాల్పురిట్లు పిరిమానవనాయక యుద్ధకాంక్షులై
వచ్చిన రాజవర్యులు శివాలయగోపక దర్శనార్థులమయి
వచ్చినవారు వాకిటకి వారల వాక్యములాదరింపఁడీ॥

క॥ శ్రీహరుఁడు సాక్షిగనుమా, వాహనములు నాయుధములు వర్జించి మహా
స్నేహమున భవత్పురికిం, సాహసకృత్యములు మాని చనుదెంతు మొగిన్

క॥ అవిచారముఖంబుననుడి, వినమ్రవచనములకలరి విభుఁడతిమయ్యత్రిం
జనపతుల వేగరమ్మని, తనభృత్యులఁ బంపెనతి ముదంబు సెలంగన్॥

క॥ ఆదూతవరులు చనియపు, డాదేశాధీశ్వరులకు ననుమతియొసఁగం
మోదంబునఁ జనుదెంచిరి, నాదరతను చంద్రసేనుసన్నిధికరయన్॥

వ॥ ఇట్లు పురంబులోనికిఁ జనుదెంచిన యారాజసత్తములకు నత్యంత వినయంబునఁ జంద్రసేన మహీనాథుఁడెదుర్కొని వందనాలింగాది సత్కారంబుల వారల నాదరించి తోడ్కొని తెచ్చి వారలుం దానును నత్యంతమిత్రభావంబు నెఱయ హేమరత్నమయంబైన నూతనశివాలయంబునకు వచ్చి యమ్మహాదేవు దర్శనంబు గావించి సాష్టాంగదండప్రణామంబు లాచరించి యందఱు సభాస్తరణంబుల సుఖాసీనులై మృదుమధురసల్లాపంబులొనర్చుచుఁ బరమానందంబున సుఖవృత్తి నుండిరంత॥

క॥ ఆభూమీశ్వరులపుడా, యాబీరకుమారుగుణగణాలంకారుం
భా స్రిబవ శేఖాకారున్, శోభితశంకరవిచారుజూచిరి ప్రీతిన్॥

శా॥ వాత్సల్యంబున బాలకుం బిలిచి సంభావించి యాభూపతుల్
సోత్సంగంబుల నుంచి తద్గుణగణోద్యోగ ప్రచారంబులం
దత్సామర్థ్యము గన్న నిద్దృఢతయుం దర్శించి యూహించి య
త్యుత్సాహంబున నిచ్చి రప్పుడు ప్రభాయుక్తాన్న భూషావళుల్॥

ఉ॥ కొందఱు ఘోటకంబులను గొందఱు భద్రగజోత్కరంబులన్
గొందఱు చామరంబులను గొందఱు భవ్యసితాతపత్రముల్
గొందఱు భేరికాదులను గొందఱు రత్నకిరీటకేతువు
ల్గొందఱు రాంకవంబులను గోపకుమారున కిచ్చి రానృపుల్॥ మఱియును॥

క॥ గోపతి విభవము మెఱయగ। గోపకులంబునకు నెల్లగురుఁడగు నంచున్
గోపాధ్యక్షుని జేసిరి। గోపార్భకు నచటఁ గలుగు గోత్రాధిపతుల్॥

హనుమంతుఁడు రాజులకుఁ ప్రత్యక్షంబై
గోపబాలుని కథ జెప్పుట,

శా॥ అంతన్ సర్వధరాధినాథులు ప్రమోదాయత్తులై చూడ శ్రీ
మంతుం డుజ్జ్వలకీర్తిమంతుఁ డతిధీమంతుం డుదాత్తేయ దు
ర్దాంతుం డంచిత రామనామ జప మంత్రధ్యానసంశోభిత
స్వాంతుం డా హనుమంతుఁ డయ్యెడను సాక్షాత్కారుఁ డయ్యెన్ గృపన్॥

క॥ క్షితిపతి నాయకు లందఱు। నత్యుజ్జ్వల తేజుఁడైన హనుమంతునకున్
బ్రత్యుత్థానము మొదలుగ। ప్రత్యుపచారముల నర్చి శోభిల్లిరొగిన్॥

క॥ ఆ క్షితిపుల మధ్యంబున। నక్షాసురదమనుఁడై నయనిలజుఁ డొప్పెన్
నక్షత్ర మండలంబున। నక్షత్రేశ్వరుని కరణి నభినుతుఁ డగుచున్॥

వ॥ ఇట్లు రాజసభామధ్యంబున గూర్చుండి యమ్మారుతనందనుండు
గోపకుమారు నుద్దేశించి యమ్మహీనాథులతో నిట్లనియె,

క॥ ఈ పల్లవబాలుఁడు ధర। జైవాతృకుఁడై యశోవిశాలుండగుచున్
బావనచరితుండగుచును। శ్రీ వెలయగ బేరు గాంచు శ్రీకరుఁ డనఘా॥

గీ॥ అరయ నితని కులజుఁ డష్టమపురుషుండు। నందుఁడన జనించు నందనుండు
నతఁడు గోపకులంబున కధినాథుఁ డగుచును। ధారుణీతలమున బేరు వెలయు॥

శా॥ ఆనందుం డతిధార్మికాగ్రణి సమస్తాభీరనాథుండునా
దానత్రాత్రపరుండు నాదగి యశోదాభర్తయై యుండ ద
త్సూనుత్వంబున బాలకేళి విహరించుం దన్నివాసంబునన్
శ్రీనారాయణుఁ డార్తరక్షకుఁడు శ్రీకృష్ణావతారంబునన్॥

క॥ ఉభయత్రయోదశులయం ।' దిబచర్మాంబరుపూజ లేడపడకుండన్
శుభమతిజేసిననరులకు। విభవంబులుచెందులోక విఖ్యాతముగన్॥

ఉ॥ ప్రవిమలకృష్ణపక్షమున భద్రకరంబుశనిత్రయోదశీ
దివసముగాననందుసుమతిన్ శివపూజసమాచరించుమా
నవులుమహేశుసత్కరుణ నాగతురంగరథాధిరాజ్యవై
భవములుచెందియుందురు నృపాలకులారభజింపుడీశ్వరున్॥

క॥ ఈగోపకుమారునికీ। యోగముచేకూరు శనిత్రయోదశియగుటన్
శ్రీగౌరీశార్చనమున। వేగమెసమకూరెభవ్యవిభవస్ఫూర్తుల్॥

క॥ అనిపలికిగోపబాలున। కనుపమశివమంత్రములు శివాచారవిధుల్
పనుపడనుపదేశించియు। హనుమంతుడుచనియెనప్పుడంతర్హితుడై॥

గీ॥ చంద్రకీర్తియైనచంద్రసేననృపాలు।డఖిలభూపతులకుహర్షమొదవ
భూషణాదికములబూజించిపనిచెను। మగుడ వారివారినగరములకు॥

వ॥ తదనంతరంబున నాచంద్రసేనమహీపాలుండునుశ్రీకరుండును మహేశారాధనతత్పరులై యనేకవర్షంబులు భూలోకమున నపరిమితసామ్రాజ్యభోగములనుబవించి యత్యంతమున సిద్ధగంధర్వవిద్యాధరజేగీయమానులై శివలోకమునకుంజని తత్సాయుజ్యము నొందిరనిచెప్పి సూతుం డిట్లనియె,

ఉ॥ మానివరేణ్యులార మతిమంతులుశాంతులు దాంతులైనస
న్మానవులెవ్వరేనినియమంబున శైవకథాసుధాపయః
ఫేనము శ్రీనిధానమును వేదసమానమునైనయీయుపా
ఖ్యానమువిన్న వారలకు గలుగుచిరాయువు భోగమోక్షముల్॥

క॥ అనిచెప్పినయాసూతుం। గనుగొనియిట్లనిరి శౌనకప్రముఖమునుల్
ఘనమతివగునీవలనను। వినగంటిమి శైవకథలు విస్మయపదముల్॥

గీ॥ అమృతమారగింపనరుచిలేనట్లుశ్రీ। సాంబశివునికథలు సంతతమును
వినగవినగమాకదనివిలేదెరితయు । దెలియబలుకుమయ్యతేటపడగ॥

వ॥ అనినసూతుండిట్లనియె,

ఉ॥ తాపసులారమీరు కడుధన్యులువిశ్రుతులెవ్వరేనియున్
మీపగిదిన్ సదాశివసమృద్ధకథల్ పలుమారువేడగా
న్నోపరుఫాలనేత్రుడు మహాత్మత్యుతంగుడు భక్తలోకసం
తాపహరుండుశంకరుడు చారుడుపూజ్యుడు ముజ్జగంబులన్॥

క॥ తరమే ప్రదోషమహిమల। నెఱిఁగింపఁగ నెవ్వఁడో మునీంద్రాదిసురుల్
పరమేశ్వరుసేవింతురు। నిరతము దత్సమయమునను నిశ్చలమతులై॥

చ॥ జనభయరోగతాపబహు పాపనితాంత విషజ్జరామహా
ర్ణవవినిమగ్నమర్త్యులకు నాపగదాపరమేశ్వరుండు నా
శివుభజనంబు నిశ్చలత చేయుమహాత్ములు ఘోరశాత్రవా
హవఫణిశైలమధ్యగతు లయ్యును బాధల జెందరెన్నఁడున్॥

క॥ ఈయర్థమునను నొకకథ। పాయక వినుపింతు నదియు పాపవినాశం
బాయుష్కరమారోగ్యము। శ్రీయస్కరమగుచునుండు సిద్ధంబరయన్॥

సత్యమహారాజుకథ,

ఉ॥ నరసవిదర్భదేశమున సత్యరథుండను భూవరుండు భా
సురతరధర్మశీలుఁడు యశోధనుఁ డాశ్రితరంజనుండునై
నిరతము ధారుణీతలము నీతిపథంబున నేలుచుండఁగా
నరిగెననేకవత్సరము లానరపాలునకున్ సుఖంబుగన్॥

ఉ॥ అంతకృతాంతతుల్యులు మహాబలవంతులు దుర్మదాంధుల
శ్రాంతజయాభిలాషులు ససైన్యులునై చనుదెంచి శత్రుభూ
కాంతవరుల్విదర్భకటకంబున దన్నగరంబు చుట్టుచు న
త్యంతపరాక్రమంబు వెలయన్విడియించిరి సర్వసేనలున్॥

క॥ సత్యరథుఁడు నిజసే। నాసహితముగాఁగ నరిగి నానారిపువి
త్రాసనుఁ దుర్మర్షణు। తోసంగరమప్పుడొనర్చె దోర్బలమెనగన్॥

క॥ సింధురవాజిస్యందన। బంధురసైన్యద్వయంబు పాతాళమునన్
గంధర్వపన్నగులక్రియ। సంధిలననిసేసిరపుడు శౌర్యంబెసగన్॥

క॥ ఆసంకులసమరంబున। నాసత్యరథుండు నిహతుఁడయియుండ మహా
త్రాసమున గదనరంగము। బాసి పరాభవమునొంది పరచెం బలముల్॥

వ॥ ఆసమయమున దుర్మర్షణ ప్రధానప్రముఖులా విదర్భనగరంబాక్రమించి చొచ్చిన యవసరమున నప్పురము ప్రణష్టరాజకమును ప్రక్షోభిత బాలవృద్ధజనమును ప్రదావిత పౌరలోకమును ప్రభూత కోలాహలంబునైయుండెనంత.

సీ॥ అరివీరుల్ పురిలోన జొచ్చినం దదీయారావమాలించి యా
ధరణీపాలునిపత్ని పూర్వమున నంతర్వత్ని యై యుండి త
న్నారయ లెవ్వార లెఱుంగకుండ నతిమాత్రోద్బ్రాంతయై యంతస

త్వరయానంబున నేగె బచ్చి మహరి కాంతారమార్గంబునన్॥

గీ॥ ఇట్లు కాంతారపథమున నేగి యేగి। యచట నొక్క సరోవరంబమరఁ గాంచి
తత్తటంబున నుండు శీతలవటంబు। క్రింద నిలిచె శ్రమంబులు డిందుపడఁగ॥

గీ॥ తరుణియు వ్వాశిశుబము హస్తాంతరంబునందు
లలితసామ్రాజ్యలక్షణ లక్షితాంగు
నొక్కసుతుఁ గాంచి యచ్చోట నునిచి చనియె
సలిలపానాభికాంక్షగా సారమునకు॥

క॥ ఆమ్మ్రుదితపిపాసాతిశ। యమ్మునఁ జనినీరు ద్రావ నప్పుడొక కుంభీ
రమ్మగు దెంచి పట్టి హరి। దమ్మునఁ దిగ మ్రింగెనప్పుడు ధరణీశసతిన్॥

సీ॥ అంతనా బాలకుండత్యుదితుండై భాస్కరుండనమహాప్రభ వెలుంగ
క్షుత్పిపాసాతురుండై సుస్రుక్కి భూతలమున వసియించి రోదనధ్వని చెలంగ
నేడ్చుచు బిత్రుమాతృహీనుఁడై యున్న చో నాస్థలంబునకు భిక్షార్థి యగుచు
సుమయునబరగిన యొక విప్రభామిని యే హాయనను తు నెత్తుకొనుచు॥
నిరతమారూరు దిరుగుచు నరిగి యరిగి
విమలమతి వచ్చె దయివయోగమునఁ జేసి
యంతనా డింబకుని గాంచి యావధూటి
మది నిజింతించి చాలవిస్మయమునొందె॥

ఉ॥ లాలితరూపకాంతిశుబ లక్షణలక్షిత దివ్యదేహుఁడై
నేల వసియించినాఁడు జననీజనకుల్దలపోయ నెవ్వరో
బాలుడు విప్రుడో నృపుడొ వైశ్యుడొ శూద్రుడొ కాకయున్న చం
డాలుడొ వీని నంబుడ కొడంబడ దెంతయు నామనంబొగిన్॥

క॥ వీడెవ్వడొ కో వీనిం। జూడగ నచ్చిన్న సాభి న్మూత్రుండహహా
నేడెంత వింతగనుపడె। నీడింబకు గన్నతల్లి యొందటికినదో॥

క॥ ఈయర్భకు దేనంటక। పోతొందనని యొడులలంపు పుట్టకు మదికిన్
వేయేల విని గొని చని। నాయిలటను పెంపుచుండు ననవరతంబున్॥

గీ॥ అనుచు నిశ్చయించు నాత్మలో జింతించు। సమ్మతించు మగుడ నాశయించు
నట్టులిట్టు చనక యావీతభర్తృక। శిశువు మీఁది భ్రాంతి జెందియుండె॥

వ॥ అని యిట్లు డోలాయమానమానసయై విచారించుచున్న సమ
యంబున,

క॥ విచ్చలవిడి నాక్షణమున। వచ్చెనొ కానొక దుర్భిక్షు వర్యుడచటికి

మచ్చికనా బాలకునిం, జెచ్చెరఁ గరుణింపవచ్చు శివుఁడో యనఁగన్॥

చ॥ లలితమృదూక్తి భూసుర కులాంగన గన్గొని భిక్షుఁడిట్లనెన్
వలవదు సంశయింపఁగ నవశ్యము నీ శిశువు ధరింపుని
శ్చలమతితోడ నీవధికసమ్మదలీల శుభంబులందఁగా
గలవని చెప్పి యాఘనుఁడు క్రమ్మర దాఁ జనియెం దయంబునం॥

గీ॥ అప్పుడా భిక్షువర్యుని యాజ్ఞ శిశువు, నెత్తుకొని వేగ నాలేమ యేకచక్ర
పురమునకు వచ్చి తనయింటికిఁ జనునంచి, జిత్తములరంగ వానిఁ బోషింపుచుండె

సీ॥ తనపుత్రుతోఁ బాటు తనుఁ బాలొసంగుచు గూరిమితోఁ బెంచెఁ గొన్నినాళ్లు
బాగుగా నింటింటఁ బైక్షాన్నములు తెచ్చి కుడువఁ బెట్టుచుఁ సాకెఁ గొన్ని నాళ్లు
సతతంబు దేవతాసంతర్పణంబుల గోమరొప్పఁ బోషించెఁ గొన్నినాళ్లు
అవనీసురులయిండ్ల హవ్యగవ్యములైన గోర్కులు సమకూర్చెఁ గొన్ని నాళ్లు
ఆత్మసుతుఁ డఁ గిచు బరసుతుఁ డంచు మదినిఁ, బేదమింతయు లేక సమ్మోదమునను
బ్రేమ నిరువుర నొకరీతిఁ బెంపుచుండె, నౌరయాయమ సాటి యండ్రైన గలరె.

క॥ ఇమ్మగు భూసురజనముల, సమ్మతి జౌలోపనయన సంస్కారంబు
ల్సమ్మదమున గావించెను, భముగ నమ్మానవులకు బాల్యబవ మెసగం.

ఉ॥ జోలెలు చంకలం బిడి కిశోరక భావములుప్పతిల్లగా
ఫాలమునందు భూతికలపంబులు పూయుచు బ్రహ్మచారులై
బాలకులిర్వురేప్పుడిపు పార్శ్వములన్ జను దేర నేగి గ్రా
మాలయసీమలందిరిగి నాయమ భైక్షము దెచ్చు నిత్యమున్॥

క॥ ఈరీతి సభాలకులై। యూరూరును దిరుగుచుండి యొకనాఁడు విధి
ప్రేరణమున నొక్క శివా। గారమున కేఁజని యొసురయు గౌతుక మొదవం॥

గీ॥ అచటవృద్ధులగు మహర్షి సంఘుంబులు। పౌరజనులు జానపదులు గూడి
శివమహోత్సవంబు సేయుచునుండ నయ్యుత్సవంబు జూచుచుండి రనఁత॥

శా॥ మార్కండవ్యాదిమహామునీశ్వర సభా మధ్యస్థుఁడై యుచ్చండమా
ర్తాండ ప్రోజ్వల తేజుఁ డంచిత శివధ్యానైకపారీణుఁడుం
ఖండీభూతసమస్తకల్మషుఁడు లోకఖ్యాతచారిత్రుఁడౌ
శాండిల్యుండను మౌనియుట్లిరియె నాశ్చర్యంబు సంధిల్లఁగన్॥

చ॥ స్థిరతరమైన దుష్టపగతి చిత్రమగుం నిజకర్మపాకమే
న్వరికి దురత్యయంబు జనపాలక వందను డిట్లు ధంబునం
బరసతి నాత్మమాతయని భావన చేయుచు మానహీనతం

దిరిగెడుభైక్షవృత్తి నిరతింబ్రతిగేహము దప్పకుండగన్॥

క॥ అనిపలుకుచున్నమౌనిం। గనుగొనియావిప్రవనిత కౌతుకమతినై
వినయమ్మునసమ్మునిపద, వనజంబులకెరగికలరవంబుననియెన్॥

గీ॥ ఓమహానుభావయీమాణవకుడెవ్వ, డెవరుతల్లిదండ్రి యెద్దికులము
పుతుపగిదినితనిబోషించిపెంచితి, దెలియబలుకుమీనికలతెరంగు.

క॥ భిక్షార్థమగుచోనొక, వృక్షసమీపమునబోరు వెట్టుచునుండం
వీక్షించినంతయింపక, భిక్షునియోగమునదెచ్చి పెనిచితిగరుణం॥

వ॥ మునీంద్రాయీబాలకులజన్మంబు సవిస్తరంబుగా దెలియనను
గ్రహింపవలయుననిప్రార్థించిన నావిప్రభామినిం గటాక్ష ద్విష్టింజరాచి
యమ్మహాత్ముండు॥

క॥ తజ్జనకుమరణమ్మృతియుం, దజ్జన్మ ప్రకరణంబు నక్రమువలనం
దజ్జననిరమణమొందుట, తజ్జాతియు తెలియజెప్ప దధ్యముగాగం॥

సీ॥ అనియానతిచ్చినయమ్మహామునిగాంచి, వెండియుద్విజకాంతవిన్నవించె
నేమికారణమునసీయభర్తకునితండ్రి నపరరంగమున బంచత్వమొందె
నేమిదుష్కృతంబుననీస్థాబకునితల్లి కర్కశగ్రాహసంగ్రస్తమయ్యె
నేకర్మమునజేసియారాజసుతునకు జేకూరెభిక్షాన్నజీవనంబు॥

తే॥ ఇదిమహాద్భుతమనుచునా మదికిదోచె
తాపసోత్తమ కరుణామృతాంబురాశి
వరయసర్వజ్ఞమూర్తివై వట్లగుటజేసి
యిన్నియును దెలియగాబల్కు మిద్ధచరిత॥

వ॥ అనియడిగిన యాతాపసవర్యుండా భూసురాంగనయిట్లనియె,

చ॥ వినుమిలపాండ్యరాజనగ వీనిగురుండు బహాంతరంబునం
దనర్చిప్రదోషపూజనము దప్పగచేయుచు నుండెనంతయుం
ఘనమతినొక్కనాడు శితికంఠుసమర్చనసేయునట్టివే
శినుదుములంబుగాగల కరార్భటులుప్పతిలెంబురంబునం॥

శా॥ ఆకోలాహలమాలకించి శివపూజాసక్తి వర్జించిబీ
మాకారంబునరాజువచ్చివిశిఖామధ్యంబునన్నిల్వగా
నాకాలంబునమంత్రిప్రధానుడు గృహీతారాతినై వచ్చితా
సాకల్యంబుగదెల్పెదగ్రచిత చంచద్దుష్క్రియారంబముల్॥

శా॥ చండక్రోధము మీఱశాండ్య విభుండా శత్రుమూహల్ల భం

ఖండీభూతశిరస్కుఁ జేసి దురహంకారంబు దీపింపను
ద్దండప్రాభవమొప్ప వచ్చి నిజసౌధంబందు మృష్టాన్నతృ
ప్తుండై కోమలపుష్పతల్పమున సుప్తుండయ్యె మూఢాత్మతన్ ॥

గీ॥ పంచవక్త్రునిపూజ వర్జించినట్టి । దోషమున జేసి సామ్రాజ్యదూరుఁడయ్యె
బద్ధుఁడగు వైరి జంపిన పాపమునని । కృత్తమస్తకుఁడయ్యె నా నృపవరుండు.

ఉ॥ ఆనరపాలనందనుఁడహంకృతి మున్ను ప్రదోషకాలమం
దానగజాకళత్రుని సమర్చనమాని భుజించియంతటం
దానటు నిద్రజెందిన కతంబున నీ జననంబునందు భి
క్షానియతాత్మకుండగుచు శైశవభావమునన్ మలంగెడున్.

క. ఆరాజుపత్ని సవతికి । ఘోరవిషాన్నమిడి చంపె గుత్సితమతి ద
త్కారణమున నిప్పుడు కుం । భీరముఖగ్రస్తమయ్యె భీతాత్మకయై.

క॥ పరమేశ్వరుఁ బూజింపని । నరులకు బేదఱిక మొదవు నగజారమణుం
ధరఁ బూజించిన జనులకు । జిరతరసంపదలు చెందు సిద్ధంబరయన్.

వ॥ అని యావిదర్భరాజకుమారు పూర్వవృత్తాంతంబు సవిస్తరంబుగాఁ దెలియఁ జెప్పి యాభూసురాంగనతో వెండియు సాండిల్యమహామునీంద్రుండిట్లనియె.

ఉ॥ సారము వేదసమ్మతము సత్యము భద్రకరంబు నాపదు
ద్ధారకమైన వాక్యము హితంబుగ నేవచియింతు ఘోరసం
సారపయోధిమగ్నులగు జంతుగణంబులకీశ్వరాంఘ్రిపూ
జారతి దప్ప వేరొకటి సాధనమేమియు లేదు చూడఁగన్.

చ॥ ఎవరు మహాప్రదోషమున నీశ్వరపూజ యొనర్తు రందురో.
యెవరు విశిష్టభక్తి గిరిజేశ నమస్క్రియలాచరింపరో
యెవరు నిరంతరంబు పరమేశ్వరు సత్కథలాలకింపరో
భువి నతిమూఢభావమున బుట్టుదు రామనుజుల్ దరిద్రులై.

ఉ॥ ఏనరులైన గాని నిటలేక్షణు గూర్చి యనన్యచిత్తులై
పూని ప్రదోషకాలమున పూజలొనర్చిన వారలెప్పుడుం
భూనుతభోగభాగ్యజయ పుత్రకళత్ర సుహృత్సమేతులై
దీనత లేక యుండుదురు సుధీజనమాన్యులై ముదంబునన్.

సీ. కైలాసగిరిమీఁద కాలకంఠుఁడు దివ్య హాటకరత్నసింహాసనమున
నద్రిజనుంచి మహాప్రదోషంబున సకలదేవతలు సన్నుతింప

వాణీమహాదేవివీణమీటుచునుండ గమలసంభవుఁడు దాళముల్మ్రోవ
దానవాంతకుఁడు మృదంగవాద్యముసల్ప శ్రీలక్ష్మిగానంబుసేయుచుండ
వాసవుఁడు వైణవోన్నతస్వరముఁగూర్ప। గరుడగంధర్వయక్షకిన్నరపతంగ
సిద్ధవిద్యాధరాధిపుల్పేరిగొలువ। హర్షమిగురొత్తతాండవంబాడుచుండు
గీ॥ ఆప్రదోషమునను హరుఁడొక్కఁడుడుదక్క। బ్రహ్మాద్యులెవరు లేరుభూతలము
న।ఆమహానుభావుఁడర్చితుండైనఁబ్ర। సన్నులగుదురెవుడు సకలసురులు.
మ॥ వనితాసీతనయుండుపూర్వమున విప్రశ్రేష్ఠుఁడై యాత్మజీ
వనరక్షార్థముదుష్ప్రతిగ్రహత యావజ్జీవపర్యంతముం
దనరంగాలఘుబుచ్చిదాన రహితత్వంబొందుటంజేసి బై
క్షనితాంతస్థితినుండెనీభవమునం సంపత్కళాహీనుఁడై.
క॥ కావునసీతనయునినీ। భూవరసుతుసీప్రదోష పూజాపరులం
గావింపుమునంచితదో। షావళినశియించుభాగ్య మబ్బెడు నెలమిన్.
చ॥ అనవిని యాథరామరవరాంగన యమ్మునిసార్వభౌమునిం
గనుగొనితత్పదంబులకుఁ గ్రమ్మరవందనమాచరించియి
ట్లనియెముదంబుమీఱఁగ మహాత్మసదాశివపూజనక్రముం
బునవివరింపగావలయు బూర్ణకృపారసభావమేర్పడన్.

వ॥ అని యడిగిన నాభూసురభామినికి సాండిల్య మహామునీంద్రుం
డిట్లనియె.

శివపూజావిధానము.

గీ॥ ఉభయపక్షంబులందు త్రయోదశులను
దివమునందు నిరాహారదీక్షుఁడగుచు
నస్తమయపూర్వ ఘటికాత్రయంబునందు
స్నానసంధ్యాదికృత్యము ల్సల్పవలయు.
సీ॥ తదనంబునదరుణేందుశేఖరు జిరతరభక్తిఁబూజింపవలయు
నిర్మలస్థలమునని బడగోమయమిశ్ర జలములనచ్చోటనలుకవలయు
బంచవర్ణములుగాబద్మకాదివిచిత్ర రంగవల్లులనొనర్పంగవలయు
ఆమీదనవపల్లవామేయఫలపుష్ప వృతమంటపమ్మునిర్మింపవలయు
నచ్చటనవరత్నఖచిత భద్రాసనమున
నంచితంబుగశివమూర్తి నుంచవలయు
గంధపుష్పాదిపూజోపకరణవస్తు
సంగ్రహముచేసిమనివృత్తి నలుపవలయు.

గీ॥ ఆగమోక్తప్రకార మంత్రాభియుక్తి
నమరపీఠంబు నావాహనము నొనర్చి
నాత్మసంశుద్ధి భూతశుద్ధ్యాదివిధుల
నొప్పఁ గూర్పం డవలయు ధీరోత్తముండు.

క॥ ధీమంతుఁడైన శ్రేయస్కాముఁడు ముమ్మారు నుడువ గాదగుఁ బ్రాణా
యామంబులు నిశ్చలుఁడై। కామాద్యంతర్విపక్షఖండనమతినై.

మ. కలుషాబీలదురంతరోగ భయదుఃఖంబులన్నివారించియు
జ్జ్వలకల్యాణపరంపరాన్వితునిగా సౌభాగ్యవర్ధిష్ణుఁగా
గలితశ్రీనిధిగా నొనర్పుమని సంకల్పంబుగావించి యుం
పలదారక శివపూజ చేయుదగు నిష్టార్థంబులీడేరఁగన్,

వ॥ ఇట్లు సంకల్పంబుగావించిన బిందుకంబులయిన బీజవర్ణంబుల
తో సంతమాతృకాధ్యాన ముద్రాధారణంబు లొనర్చి నిజహృదయకమ
లకర్ణికామధ్యంబున దక్షిణోత్తర ప్రదేశంబుల గణపతి గురుసమేతంబు
గా సాంబసదాశివుని బ్రతిష్ఠించి యమ్మహాదేవుండు చంద్రకోటి ప్రతీకా
శుండును జంద్రార్కవహ్నిలోచనుండును జంద్రశేఖరుండును బిశంగజటా
జూటుండును నీలకంధరుండును నాగేంద్ర కుండలుండును నాగకేయూర
హారకంకణముద్రికావలయ విరాజితుండును వ్యాఘ్రచర్మాంబరుండును
బ్రహ్మేంద్రాది సమర్చిత పాదపద్ముండును రత్నసింహాసనాసీనుండును
మృత్యుంజయుండును వృషభధ్వజుండును నీలలోహితుండును అష్టమూర్తి
యు శూలపినాకహస్తుండును జగదీశ్వరుండును భగవంతుండును గా మనం
బునం దలంచుచు దద్వామభాగంబున జపాపుష్పసంకాశవర్ణయు నుదయా
ర్కప్రభాభాసమానయు విద్యుత్సమానాంబరయు బాలేందుశేఖరయు
సుస్నిగ్ధనీలకుంచితకుంతలయు రోలంబనీలాలకయు మాణిక్య ఖచితకుండల
భ్రాజిత ముఖాంభోజయు సింధూరతిలకాంచిత ఫాలభాగయు హరిద్రా
గంధవిలేపిత కపోలదర్పణయు మందహాస విరాజిత శోణాధర బింబయుఁ
ద్రిరేఖాయుత కంబుకంఠియు బద్మకోశనికాశకుచయుగ్మయు జతుర్భుజయు
బాశాంకుశధనుర్బాణధారిణియు సువర్ణమణిమయ మేఖలాపరిశోభితనితం
బబింబయు రంభాస్తంభప్రతిమానమృదూరుయుగ్మయు, గందర్ప తూణీర
సమానజంఘికయు దేవగంధర్వకామినీసమర్చితపాదకమలయు నిందీవరేక్ష
ణయు మందారపుష్పధామ విరాజద్వేణియు మహాత్రిపురసుందరియు జగదం

బియునైన గిరికన్యక నాత్మఁదలంచి తదనంతరంబున బాహ్యపూజాపరుండయి సవ్యాపసవ్యంబుల గురుగణేశులఁబూజించి యీశాన్యాద్యష్టదిగ్భాగంబుల క్షేత్రపాలక వాస్తోష్పతి సరస్వతీపార్వతీ ధర్మజ్ఞానవైరాగ్యైశ్వర్యంబుల నహోంతకంబులుగా మార్జనంబులుగావించి యింద్రాద్యష్టదిక్పాలకులను సప్తమాతృకలను అణిమాద్యష్టసిద్ధులను ధర్మాధర్మంబులను దత్తద్దేవతాకంబులయిన మంత్రంబులనమర్చితులంగావించి నందీశ్వరచండీశ్వరభృంగీశ్వర కుమారవీరభద్రసమేతుండును తేజోమయుండునునైన సాంబసదాశివస్వామిని న్యాసపూర్వకంబుగా రుద్రసూక్తంబుల షోడశోపచారవిధులం బూజింపవలయు.

సీ॥ ధ్యానంబు త్రిజగదాధారచిన్మూర్తికి నావాహనము శైలజాధిపతికి
నవరత్నసింహాసనము దేవదేవున కర్ఘ్యంబు త్రిపురసంహారునకును
బాద్యంబు త్రైలోక్యపాలనశీలున కాచమనంబు ఫాలాక్షునకును
అభిషేకము నిర్జరాపగాధరునకు వస్త్రయుగ్మంబు దిగ్వసనునకును

తే॥ యజ్ఞసూత్రంబు బహువిధ యజ్ఞపతికి
గంధపుష్పాక్షతములు శ్రీకంఠునకును
పరిమళోపేత ధూపంబు పశుపతికిని
దీపమిడదగు బ్రహ్మాండదీపకునకు.

చ॥ సలలితగోఘృతాక్తగుడ శార్కరమిశ్రిత భక్ష్యభోజ్యముల్
ఫలములుకందమూలములు పాయసముల్కలమాన్నసూపశీ
తలజలదుగ్ధము స్తుదధితక్రముఖ ప్రథితోపహారము
ల్వేలయనొసంగి కర్పూరవీటికలీదగుజంద్రమౌళికిన్ తదనంతరంబున.

క॥ కైరవహిత శేఖరునకు। గౌరీహృదయారవింద కమలాప్తునకుం
శ్రీకరంబిల్లగను త్తర। నీరాజన మొసగవలయు నిర్మలభక్తిన్.

క॥ గీష్పతికమలావరవా। స్తోష్పతిముఖదేవవినుతశుభపాదునకుం
బుష్పాయుధసంహారునకు। బుష్పాంజలియొసగవలయు బుధులనుతింపన్

గీ॥ ఉక్షవాహునకు బ్రదక్షిణత్రయసమ। స్కారపంచకంబు సలుపవలయు
సిద్ధసేవ్యుడైన శ్రీసదాశివు ప్రమోద। నృత్యగీతవిధులు నెరపవలయు.

సీ॥ జయ చంద్రకోటీరజయ భక్తమందార జయ గరళాహార సర్పహార
జయహిమాచలజాజానిజయ జనార్దనశరకాండ జయమేరుకోదండ సవనఖండ
జయ నిర్జితానంగ జయ సర్వసాపాంగ జయసుధాధవళాంగ జయకురంగ

జయదైవతాధ్యక్ష జయమదానురశిక్ష జయశ్రీవిరూపాక్ష సాధురక్ష
తే॥ జయగగనకేశ సంసారభయవినాశ। జయభుజగణాయకోష్ణీషసత్యభూష
జయకరాంచితశూలదుర్జనవిఫాల। జయశుభప్రదనామభాస్కరసుధామ

శా. ఆధివ్యాధిసమావృతుండభవభారాధీనుఁడన్ దీనుఁడన్
బాధాయుక్తుఁడ నేనకించనుఁడ దుష్పాపాతులస్వాంతుఁడం
క్రోధాద్యావృతుఁడన్ జడుండశఠుఁడన్ క్రూరుండనష్టుండనో
వేధస్సన్నుతదేవదేవకరుణన్ వీక్షించిరక్షింపవే.

క॥ శరభావతారశంకర। శరభాహేరంబజనక చంద్రవతంసా
శరభార్కచంద్రపాండుర। శరభంగాదికమహర్షిసన్నుతచరితా.

గీ॥ శరణు శ్రీపార్వతీనాథ శరణు శరణు। శరణు కైలాసగిరివాస శరణు శరణు
శరణు వృషభేంద్రవాహన శరణు శరణు। శరణు సర్వమహాదేవ శరణు శరణు.

క॥ రక్షింపుము పరమేశ్వర। రక్షింపుము ఫాలనేత్ర రమ్యచరిత్రా
రక్షింపు భక్తవత్సల। రక్షింపు విపన్నజన శరణ్యమహాత్మా.

గీ॥ నిఖిలలోకైకనాథ మునీంద్రవంద్య। మంచినే జేయు తప్పు సహించి ప్రోవు
మనుచు బ్రార్థన మొనరించి మార్గ మొదవ। శివకథాకీర్తనంబు దా జేయవలయు

క॥ అనయంబు సాధకుఁడు నిర్ధనుఁడై నమహాధ్యుడైన దద్దయు బ్రీతిం
వినయమున శంకరుని బ్రార్థన జేయగవలయు భక్తితాత్పర్యమునం.

మ॥ జపహోమంబులొనర్చి సాధకుఁడు సచ్ఛాల్యన్నదానక్రియా
ద్యుపచారంబుల భూసురేంద్రులకు సంతోషంబు గావించి మా
న్యపరీతుండగుచుం దదీయవిభునాన్నప్రాశనుండై యుమా
ధిపు సేవించిన జెందు సంపదలు భక్తిజ్ఞానవైరాగ్యముల్.

చ॥ ప్రమథగణేశు శంకరుని బన్నగహారు మహాప్రదోషకా
లమున నితాంతభక్తి విమలాత్ములు పూజలొనర్చి భోగభా
గ్యములు సుఖంబు గాంతురు జగద్విదితంబుగ నట్టివారి దే
హములను లేములంటవు సహస్రవిధంబుల రైసమానిలీ.

మ. ధరణీభాగమునందు మర్త్యులు శివ ద్రవ్యాపహారక్రియా
దురితంబొక్కటి దక్కదక్కన మహాదుష్పాపముల్ ద్రోచిబర్
ధురబాగోన్నతి జెందిమిత్రజన బంధుశ్రేణులుం దాన్నుసు
స్థిరులైయుండు ప్రదోషకాలమున భక్తిం శశిధరు బూజించినన్.

శా. ఆయుష్యంబును పుత్రపౌత్రసముదాయప్రాపుణబరచిత

శ్రీఘోవర్ధనము త్తమ వ్రతము దారిద్ర్య క్షయంబుజ్జ్వల
శ్రీ యోగంబు నభీష్ట భోగవిభవ క్షేమంకరంబయినయీ
సాయంకాలశివార్చనామహిమ యొంచంశక్యమే యేకిక.

వ॥ అట్లుగావున నీవింకనీబాలకులచేత మహాదోష ప్రతింబునేయిం పుము అట్లుగావించినవీరలకు దారిద్ర్యంబులుదొలంగి మహైశ్వర్యము సిద్ధించునని యానతిచ్చిన యమ్మహామునివచనములాకర్ణించి యావిప్రభామినిం బాలకులుం దానునుసమ్మహాత్ముని పాదములకు సాష్టాంగదండప్రణామంబులాచరించి ముకుళితహస్తయైయిట్లనియె.

క॥ మునినాథనీప్రసాదం। బునజేసికృతార్థనైతిబుధసన్నుతసు
త్తనయులుగాసిరువుర। ననయుమునొకరీఁబెంచి యరసితివీరిక.

గీ॥ వసుధమత్పుత్రకుడుశుచివ్రతుడనంగ। బేరువడినట్టివాడునీధారణీశ
నందనుడుధర్మగుప్తుడనంగ వెలసె।వింకనీయుభ్వురముభవత్కింకరులము

వ॥ మునీశ్వరా యీమహాఘోరదారిద్ర్యపారావారంబున మునింగియున్న మమ్ముద్ధరింపనీవయర్హుండవు అనన్యశరణ్యులమైయున్నమమ్ముంగడతేర్పుమని దయనీయరసంబుదోపంబలికినయాభూసురభామినింగటాక్షించి యమృతోపమానంబులగు వాక్యముల నూరడించి యాబాలకులకుమహేశ్వరారాధనపరంబయిన మంత్రవిద్య యుపదేశించినవారును ప్రహృష్టాంతరంగులై యమ్మహర్షిసత్తమునకు బ్రణమిల్లి తదనుజ్ఞాతులైయమ్మువ్వురు నిజమందిరమునకు గ్రమ్మరజనుదెంచిరి శాండిల్యమహామునీంద్రుడును నిజతపోవనమునకుంజనియెనంత.

క॥ మునివరునుపదేశక్రమ। మునయయ్యిరువురుబ్రిదోష పూజాపరులై
యనుదినమునువర్తింపగ। జనియెన్మాసములునాల్గునమ్మదలీలక.

సీ॥ అంతటనొక్కనాడాబాలురిరువురు మాధ్యాహ్నికస్నానమాచరింప
బోయినదీతటంబునవిహారముసల్పు చుండనందొకచోటనుత్కటముగ
నిర్ఘాతపాతవినిర్గతంబగుధన నిక్షేపమొక్కటినేత్రములకు
నగుపడచూచియత్యాశ్చర్యమునుబొందిమనమ్మురంజిలదానిగొనుచువ
అంబవీక్షింపవమ్మ శ్రీసాంబశివుని (చ్చి

మాభితాన్నుగ్రహంబీ నిధానకుంభ
రూపమునగానబడియె శిష్టముగను
సత్వరంబుగ మనయదృష్టముఫలించె.

క॥ అనిచెప్పిసభాసదులం। గనుగొనియాయమయహర్షకలితాత్ముండై
తనయులకిట్లనిమీరల్। ధనమువిభాగించికొనుడుధర్మస్థితిగన్.

వ॥ అనిపలికిన రాజకుమారుండిట్లనియె.

గీ॥ తల్లిసీతనయుండై యీధనముగొనుట
సహజమగు గానియేను గానట్టులగుట
నీశ్వరుండింకనేమైన నిచ్చెనేని
దానినేభక్తిగొందు దథ్యంబుగాగ.

క॥ అనిపలికిధర్మగుప్తుడు। మునువటించదమునసభవు బూషించుచుపా
వనమతినుండగగాలము। చనియెన్సంవత్సరంబు సంపూర్ణముగన్.

గీ॥ ఇట్లువైదర్భనందనుండింపుమీర। ద్వాదశాబ్దవయస్కుడై మోదమలర
విమలభక్తిగురూపదేశమునజేసి। సంతతంబునుశివపూజసలుపుచుండె.

ఉ॥ అంతనతిప్రకాశితదిగంతము వర్ధితచాతకామరా
ట్కాంతముతోషితాఖిల శకుంతము కైటభజిత్కుమారసా
మంతముభృంగమార్గణ శీమంతముసర్వవసుంధరానలా
క్రాంతముపాంథజీవన దురంతముదోచె వసంతమయ్యెడన్.

వసంతఋతువర్ణన.

క॥ కలకంఠశుకపికావళి। గలకలరవముల నెసంగె గానసభూముల్
జలజేందీవరహల్లక। కలితములైయొప్పుచుండె గాసారంబుల్.

వ॥ ఇట్లఖిలజనచిత్తానందకరంబును సమస్తమంగళాయతనంబును
నశేషవృక్షవాటికా జీవనౌషధమును రతిరాజవిజయకారణంబునైన య
వ్వసంత సమయమున నాబ్రహ్మక్షత్రియ నందనులిరువురు వినోదార్థము
గా వనమునకుంజని యథేచ్ఛావిహారముల వర్తించుచున్నంతనతిదూరం
బున గ్రీడించుచున్న గంధర్వకన్యలంజూచి తద్విలాసాతిశయములకు దవ
మనంబున విస్మయము దీపింప శుచివ్రతుంజరాచి ధర్మగుప్తుండిట్లనియె.

శా॥ అన్నాకన్గొనుమివ్వనాంతరము నందత్యంతసౌందర్య సం
పన్నాకారములొప్ప దివ్యవనితల్ భాసిల్లుచున్నారుద
త్సాన్నిధ్యంబునకేగిచూతము విలాసార్థంబుగానీవ్వుర
మ్మన్నన్భూసురనందనుండనియె నాంతర్వాలాపపూర్వంబుగన్.

చ॥ బుధులముబ్రహ్మచారులము పూర్ణవయస్కులమైనిచాంతనా
బ్ధమధురిమముంజలత్కపట మానసికంబులుగలుగుస్త్రీలస

న్నిధిజరియింపబోవదగునే మనకిప్పుడుగ్రమ్మరంగవ
త్యధికరయంబుననిజగృహంబున కేగుటయుక్తమారయన్.

క॥ నావినిరాజతనూభవు। డావిప్రకుమారుతోడ నట్లైనదగం
నీవిచటనుండుమిప్పుడు। నేవచ్చెదననుచుబలికి వేడుకజనియెన్.

శా॥ ఆరాజన్యకుమారుడొక్కరుడ యుద్యానప్రదేశంబునం
దారామామణులంగనుంగొనగ నత్యానందభావంబునం
జేరన్వచ్చినచోనొకానొకవర స్త్రీరత్నమారాసుతుం
జేరంజిల్లగచూచియద్భుతముగా జింతించెచిత్తంబునన్.

శా. మారుండోనలకూబరుండొవిధుడో మానుష్యదేహంబునం
జేరన్వచ్చెనిజేచ్ఛతోనిపుడహా చిత్రంబుచర్చింపనీ
కారుణ్యస్థితియీదరస్మితము నీధైర్యంబుశౌర్యంబుము
న్నేరాజన్యకుమారరత్నముల యందీక్షింపలేదెన్నడున్?

చ॥ కమలదళాయతేక్షణుడు కంబుగళుండతి దీర్ఘబాహుడుం
గమదగజేంద్రయానుఁడు విశాలసువక్షుఁడు సుందరాననుం
డమలసువర్ణవర్ణుఁడగు నట్టిగుణోన్నతు సంబుజాననుం
డమరసృజించెనౌరయహహా యనుచుండెనయా చమూటికిన్.

ఉ॥ ఈనరనాథుఁడు మహేంద్రకుమార నిభుండుగావునం
దీనివరింపనామదికి వేడ్కజనించెనటంచునుండనా
లోననతండువచ్చి విమలోత్పలనేత్రి మరాళగామినిం
భూసుతుడయినచిత్రరథు పుత్రికనైతగుదానిగనుగొనెన్.

మ॥ కనియిక్కోమలి దేవతాయువతియో గంధర్వరాట్కన్యయో
దనుజేట్పుత్రియొనాగకామినియొ సిద్ధాపత్యమోలోకమో
హినినైతోచెనటంచురాసుతుడు డాసీక్షించెనీలాలకం
దనకాంగింగరిరాజగామిని శరత్కంజాతపత్రేక్షణా.

గీ॥ అదియునృపకుమారుహాసభావవిలాస।విభ్రమములచూచి వేడ్కతోడ
నచటజెలులనునిచియారాజసుతునకు।నెదురువచ్చిప్రీతినిట్లులనియె.

క॥ ఓరాజతనయభవదా। గారంబెనకేగుమిపుడు గార్యార్థముగా
నీరేయిగడపిక్రమ్మఱ। వేరమ్ముప్రభాతమునను వెలయుశుభంబుల్.

వ॥ అనిపల్కియాగంధర్వరాజకన్యక సఖీజనసమీపంబునకుమరలం
జనిరామెంతనారాజకుమారుండును భూసురనందనుండున్న చోటికివచ్చిగ్ర

హంబునకుంజని తమతల్లికిమనఃప్రియంబుగావింపుచు నారేయిగడపి మఱు
నాడు ప్రభాతకాలంబున ద్విజపుత్రికసహితంబుగా వనంబుప్రవేశించిపూ
ర్వనిర్దిష్టంబైన ప్రదేశంబునకుంజని.

క॥ కనుగొనెనాబాలకయుగ। మనుపమతేజోభిరాము డగుచిత్రరథుం
డనయాయుతుఁడై యత్తఁడును।గనెనంతసుతద్వయముఁ వికాసితముఖులన్

చిత్రరథుండగు గంధర్వరాజు ధర్మగుప్తునకు దన
కూతునిచ్చి వివాహంబొనర్చుట.

గీ॥ కాంచిమోదమలరగంధర్వనాథుండు। సాదరముగ వారిసన్నుతించి
లలితవృక్షమూలతలమునఁగూర్చుండి। నృపకుమారులతోడ నిట్టులనియె.

సీ॥ భూపాలసుతవినుపూర్వదినంబున జనియుంటికైలాసశైలమునకు
నాస్థలంబునఁగంటినార్యాసమేతుఁడై వెలయుమహాదేవివిశ్వనాథు
నంతసద్దేవుఁడు ఖలనుపర్వులు వినఁగనాతోనిట్టులను చుబలికె
ధర్మగుప్తుండనుధరణీశనందను డొకడువర్తించుచున్నయవ్వియందు
నతడకించనుండుమాతబాంధవుండును।భ్రష్టరాజ్యుఁడగుచుఁబరగుచుండు
సరనభావమలరగురువాక్యమునఁజేసి। చెలఁగినన్నుఁబూజసేయుచుండు.

ఆ॥ మాతబంధుండగునాతని। పితరులునాలోకమునసుప్రియముగసౌఖ్య
స్థితినున్నవారుతగద। తత్కృతపూజామహిమఁజేసి కీర్తిఁ జెలంగన్.

ఉ॥ నీవువివేకశాలివతి నిశ్చలచిత్తుఁడ విట్లుగావున
న్నేవచియించెదన్ వినుము నిర్మలసద్గుణగణ్యుఁడయినయా
భూవరనందనుంబుపర భూపతులన్వధియించిరాజ్యసం
భావితవృత్తినుంచఁదనసాయ సహాయతఁజేయుమేర్పడన్.

క॥ అనియానతిచ్చెననుచు। మునియాజ్ఞమదీయమైన శుభగృహమునకుం
జనుదేరఁగనంతటను। తనయాప్రార్థితుఁడనైతి దద్దయుప్రీతిన్.

సీ॥ అటుగాననీశ్వరునాదేశమంతయు దెలిసిమదీయపుత్రికనిఁగొనుచు
జనుదెంచినాడనివ్వనమునకేనిప్డు డహిమైత్రితోడమత్సుతగ్రహింపు
మటుమీఁదభవదీయకుటిలశాత్రవరాజ సముదయంబుల నెల్ల సంహరించి
నీదుసామ్రాజ్యంబునీకిత్తుశివునానతిప్డి మనీకనకాంగి బెండ్లియాడి
వైభవమునమీ రబదివేలవత్సరంబు। లధికకల్యాణసౌఖ్యంబులనుభవించి
యంతకిన్నరయక్షవిద్యాధరాది। సేవ్యమగుశివపదమును జేరగలవు

క॥ అనిపలుకుచుగంధర్వుఁడు। తనపుత్రికనొనగిరాజ తనయునకును।

ద్వనమధ్యమున వివాహంబొనరించె యథోక్తవిధి మహోత్సవమెసగన్.

వ॥ ఇవ్విధంబున గంధర్వనాయకుం డారాజనందనునకుం బరమో
త్సవంబుగా నిజతనూజం బాణిగ్రహణంబు సేయించి పారిబర్హణంబుగాఁ
గనకరత్నమయంబులైన యమేయ దివ్యాంబరాభరణంబులును భాసమా
నంబులగు ముక్తాహారంబులు చంద్రసన్నిభంబైన శిరోరత్నంబును దశసహ
స్రభద్రగజంబులును నీలవర్ణంబులైన తురంగ నియుతంబులును అనేకస
హస్రసంఖ్యాతంబులైన కాంచన స్యందనంబులును మఱియు నొక్క దివ్య
రథంబును దివ్యకార్ముకంబును దివ్యాస్త్ర మంత్రప్రయోగోపసంహారంబు
లును అక్షయసాయకంబులును తూణీయుగళములును అభేద్యంబయిన ధ
ర్మవర్మంబును శత్రుమర్దనంబైన ఖడ్గంబును అమోఘంబయిన శక్తియును
దుహితృపరిచర్యార్థంబుగా దాసీజనసహస్రంబు నొసంగిన యారాజకు
మారుండు మహైశ్వర్యసంపన్నుండై నిజభార్యాసమేతంబుగాఁ బరమా
నందంబు నొందియుండెనంత నాగంధర్వుండు నాదంపతుల వీడ్కొని
విమానారూఢుండై క్రమ్మర నిజలోకంబునకుం జనియెనంత నారాజనంద
నుం డయ్యుమాపుత్రుం డయిన శుచివ్రతునకిట్లనియె.

గీ॥ సమరవైరివీరులసంహరించి యస్మదీయమహీరాజ్య మాక్రమించి
మిమ్ము రావింతునని పల్క సమ్మతించి చని యాద్విజనందనుం డాత్మసదనమునకు

వ॥ తదనంతరంబ.

ధర్మగుప్తమహారాజు తనశత్రువైన దుర్మర్షణుని వధించి
తనరాజ్యంబు మరలఁగైకొనుట.

మ॥ కృతకృత్యుండగు ధర్మగుప్తవిభుఁ డీరీతిన్ కృతోద్వాహుడై
చతురంగంబులు గొల్వ గాఢనిద్వేషులై సైన్యంబులం జెండించి యను
ద్ధతిదుర్మర్షణు బోరిలో శ్వశురదత్తంబైన యాశక్తిచే.
హతుని జేసి పురంబు జొచ్చె నిజమిత్రామాత్యయుక్తంబుగన్.

శా॥ భేరీవాద్యములుల్లసిల్లబరఁగ ప్రీతాత్ముడై వైభవ
శ్రీరంజిల్ల పురంబు జొచ్చి విలసత్సింహాసనాసీనుడై
గౌరీనాథకృపాకటాక్షమున దోర్గర్వంబు దీపింపగా
దారాజ్యంబొనరింపుచుండెను సమస్తారాతిసంహారుడై.

సీ॥ ఏవిప్రసతి మాతృహీనుని నను దెచ్చి మచ్చిక చేసి చన్నిచ్చి పెంచె
జాతకర్మాదిసంస్కారంబులొనరించి శ్రీగురుకారుణ్యాసిద్ధుజేసె

సతతప్రదోషసువ్రతశీలుఁగావించి పరమేశుపూజనపరునిఁజేసి
ఘోరదారిద్ర్యాంధకారంబులెడబాపు భాసురైశ్వర్యసంపన్నుఁజేసి
నట్టియాభూసురాంగన నపుడుతనయు,
సంయుతంబుగ రప్పించి జననిచూడ్కి
దనదంతశ్శుద్ధాంతమునకుంచి దయఁగలిర్వ
నిజవధూయుక్తుఁడగుచు మన్నింపుచుండె.

క॥ ఆరాజదంపతులతన । కూరిమిరంజిల్లగాను గోడలుకొడుకుం
గా రహిఁ భావింపుచుమమ । గారబముచేయుచుండె గాంభీర్యమతిన్.

వ॥ ఇవ్విధంబున.

మ॥ జనకుంజంపిన వైరము న్మరలగా సాధించి దుర్మర్షణుం
జనితామర్షణుఁబోరిలోఁదునిమి రాజ్యంబేలె దాగ్రమ్మరం
జనసంస్తుత్యుఁడు ధర్మగుప్తుఁడు శివాచారంబు దీపింపఁగ
జ్జననాథాగ్రణి సాటిగాఁగలరె భూచక్రంబులో భూధిపుల్.

క॥ దశవర్షసహస్రంబులు । పశుపతిపూజావినోదపారీణుండయి
భృశతరసామ్రాజ్యశ్రీ । వశుఁడయి నిష్కంటకముగ వసుమతి నేలెన్.

వ॥ ఇట్లు ధర్మగుప్తుండు జన్మాంతరకృతంబయిన ప్రదోషశివపూజావయావదోషంబున బాల్యకాలమునందాదృశంబగు దైన్యంబనుభవించి క్రమ్మఱ మహేశ్వరారాధనతత్పరుండయి తత్సుకృతమున నిజభార్యయైన గంధర్వకన్యకతోడంగూడి పితృపైతామహంబయిన రాజ్యమున నఖండసామ్రాజ్యభోగములనుభవించి యంత్యమున ననంతతేజోవిరాజమానంబయిన శివలోకమున సుఖంబుండెనని చెప్పి సూతుండిట్లనియె.

సీ॥ వినుఁడు తాపసులార విఖ్యాతిగఁ బ్రదోష కాలంబునందు శంకరునిఁ బూజ
గావింపఁ ధర్మార్థకామమోక్షముల కుసాధకంబై యుండు సత్యముగను
నేకాలమందయిన నీయుపాఖ్యానంబు విని యొడిన సజ్జనవితతికెల్ల
భవబంధములు వాయు భవశతములనైన దారిద్ర్యమను మాటదలచరా
అట్లుగావున పుణ్యాత్ములైనవారు, (దు
శివసమారాధనము జేసి చిరతరముగ
భక్తిముక్తులు గాంతురు తత్పురుషవరుల
పాదరజములు జగము పావనము సేయు.

పంచవర్గరహితము॥ హరిశరశివ సర్వేశ్వర, సురసేవ్య హాలాహలాశ శూలధర

శయా, సురవైరివీరసంహర, శరహంసయశోవిలాసకైలాసవాసా.

ఉ॥ గోపతిముఖ్యదేవముని కోటిసమర్చితపాదపీఠ తా
రాపథవాహినీజలవిరాజితమస్తకభానునందనా
టోపవిభేదకారణపటుస్ఫుటకాంచనశైలకార్ముకాం
భాపురపార్థివేశ్వర విపన్నజనావనలోకపావనా.

కవిరాజవిరాజితము॥ భవహరశంకరభర్గశివంకరభక్తవశంకరపాపహరా
భువనసుజీవనపోషితరావణభూతివిలేపనసౌఖ్యకరా
నవసవిదారణసన్నుతచారణశాత్రవమారణశూలధరా
సువశితభూధరసోమకళాధరశోభితసింధురదయిత్యవరా.

గద్య ✱ ఇది శ్రీమద్రామభద్రకరుణాకటాక్షవీక్షణ సమాలబ్ధగీర్వాణాంధ్రభాషా కవిత్వ కళాధురంధరబడగలనాటికన్నడవంశపయఃపారావార రాకాసుధాకర అశ్వలాయనసూత్ర భారద్వాజసగోత్ర శ్రీధరమల్లెఅయ్యనార్యతనయ సూరిజనవిధేయ వేంకటరామనామధేయ ప్రణీతంబైన బ్రహ్మోత్తరఖండంబను మహాపురాణమునందు కల్మాషపాదుచరితమును గోకర్ణమహత్వమును జండాలీకథనమును దీపమాలికాప్రదానఫలమును శివయోగియైనమాణిభద్రుండు చంద్రసేనమహారాజునకుం జింతామణి యొసంగుటయుం దత్కారణమున సకలదేశాధిపతులు దద్విభవము సహింపజాలక యుజ్జయినీనగరము చుట్టు విడియుటయు శంకరసమర్చనమును శ్రీకరోపాఖ్యానమును హనుమద్దర్శనమును దేశాధిపతులు చంద్రసేనమహారాజుతో మయిత్రిగావించి క్రమ్మఱం దమతమ నగరములకుం జనుటయు ధర్మాంగుప్రజననమును సాండిల్యమహాముని యనుగ్రహము వడసి ప్రదోషపూజనము సేయుటయును దత్ప్రభావమున గంధర్వపతియైన చిత్రరథుపుత్రిం బాణిగ్రహణముగావించి చతురంగబలసమేతుండయి దుర్మర్షణునుం జయించి పిత్రీయంబయిన రాజ్యము వడయుటయు నను కథలంగల ద్వితీయాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీహయగ్రీవాయనమః.

బ్రహ్మోత్తరఖండము - తృతీయాశ్వాసము.

శ్రీ దేవదేవసాంబహ। హే దేవగిరిశభావ్వ దంష్ట్రాపురహా
శ్రీదేవార్చితశంకర! వేదాంతమయాంగ పార్థివేశ్వరలింగా.

వ॥ దేవా యవధరింపు మఖిలపురాణకథాకథనదక్షుండయినసూతుండమ్మునుల నవలోకించి వెండియునిట్లనియె,

శా॥ నిత్యానందమునిర్వికల్పముసదా నిర్వాణసౌఖ్యప్రదం
బత్యంతాఘహరంబునిర్మలమనాద్యంతంబునిర్దుష్టము౯
సత్యజ్ఞానమయంబుసారమును సంసారాబ్ధిపోతంబునుం
శ్రుత్యుక్తంబగుశైవతత్త్వమెవడెంచున్వాడె ధీరుండిలన్॥

ఉ॥ ఓమునిచంద్రులార విను డొప్పగమానవులెవ్వరేనిని
ష్కామనచిత్తులైనను సకాములునైన నఖండభక్తిచే
గామవిపక్షుశూలి గరళంధరునాశ్రిత పారిజాతమా
హైమవతీమనఃప్రియునహర్నిశముం భజియింపగాదగు౯,

క॥ భవచక్రోద్భవులగుమా। నవులకుశరణంబుశంభునామమెతలఁసం
భువిలో లేదుతదన్యము! శివభజనముసర్వసౌఖ్యసిద్ధియొసంగు౯,

క॥ ధనకనకవస్తువాహన। వనితాసుతభోగమోక్ష వాంఛాపరులై
మనసిజహరుసేవించిన। జనులకుదత్కాలమిష్టార్థ సంసిద్ధియగు౯,

మ॥ అలరంసాంబశివుండు కాలమదసంహారుండుసర్వాత్మకుం
డలఘుప్రాభవుడట్లుగావునఁ దదీయారాధనాంకవ్రతం
బులనసాగింతమకాలమృత్యుభయము లోన్నదోరియట్టాశ్చర్యమే
తొలగుందారుణకాలమృత్యువు దత్యుగ్రప్రభావంబున౯,

సోమవారవ్రతప్రభావము,

క॥ వ్రతములలోనమహేశ్వర! వ్రతమయ్యెముఖ్యములుసోమ వారవ్రతమా
వ్రతములయందువిశేష। వ్రతమున శోభిలుచుండు వసుమతిలోన౯.

చ॥ విమలమనస్కులయినరుడు విశ్రుతభక్తినెలంగసోమవా
రములప్రదోషకాలముల రాజితమంటప మధ్యపీఠికం

హిమగిరిపుత్రికారమణు నిందుకళాధరు షోడశోపచా
రములనుబూజచేసిన దురంతవిపద్భయ మొందదెన్నడున్,
శా, అనిశముసోమవారదినమం దుపవాసముసల్పిశంభుపూ
జనమొనరింపగావలె ద్విజన్మనృపాలక వైశ్యశూద్రులం
దునునెవరైననాశ్రమచతుష్టయ వర్ణులునెవ్వరైనస్త్రీ
జనములునెవ్వరేనియును నీశుభజించుటయుక్తమారయన్,
క॥ క్షితినీయర్థంబునకొక। యితిహాసముగలదుదాని నెఱిగింతువినుం
డతిమోదంబుననేత। ద్వ్రతమహిమలుదోచినంత వర్ణింతుదగన్,
వ॥ అనిచెప్పిన సూతుండిట్లనియె,

చిత్రవర్మమహారాజు చరిత్రము,

మ॥ అమలాచారధరాసురేంద్రకలితా ర్యావర్తదేశంబునం
దమరైబాశ్వశతాంగవీరభట బాస్వద్రాజసంసేవ్యమై
కమలేందీవరహంసకోకవిలస త్కాసారకేళీవనీ
కమనీయంబగురాజధానివెలయుం గాళిందితీరంబునన్,
ఉ॥ ఆపురమేలుసంతతనయ ప్రతిపాలిత ధర్ముడుల్లస
ద్భూరిషజితేశ్వధర్ముడు విరోధినరేశ్వర శైలధర్ముడ
ష్టాపద చిత్రవర్ముడు విశాలసుశర్ముడు చిత్రవర్ముడం
భూపతిశేఖరుండు పరిపూర్ణకృతాధ్వర పుణ్యకర్ముడై,
సీ॥ కారుణ్యాన్నుప్రబాకలితవిద్యావాప్తి గమలాక్షకమలాప్తకమలభవుల
వరభోగసౌందర్యవాగ్విశేషంబుల జిష్ణుజిష్ణుకుమారజిష్ణుగురుల
భూతిప్రతాపసంపూర్ణవైభవముల భర్గభర్గాత్మజభర్గసఖుల
ఘనబుద్ధిసత్కళాగాంభీర్యగుణముల జంద్రనందనచంద్ర చంద్రగురుల
నవ్వహసించునటంచుదిగంతరముల।సకలజనములువినుతింపనమ్మదమున
రాష్ట్రమేలుచునుండెసురక్షితముగ। జిత్రవర్ముండుపార్థివశ్రేష్ఠుడగుచు
క॥ శరణాగతరక్షణమును। హరిహరభక్తియునుభూసు రారాధనము
న్నిరతంబరినిగ్రహమును। సరసానుగ్రహముగ్గలిగి జనపతివెలయున్,
గీ॥ ధర్మరతుండయిన యాచిత్రవర్మనృపతి
కాత్మముఖమందగలిగె బుత్రాష్టకంబు
నంతజిరకాలమునకు గళ్యాణధన్య
సకలజనమాన్యయొక్క కన్యకజనించె,

గీ. చిత్రవర్మ దనదు పుత్రికనీక్షించి, యార్యఁగనిన యాహిమాద్రికరణి.
సంతసిల్లి యపుడు సంపూర్ణ కాముండు, నైతి నేనటంచు నాత్మఁదలఁచె. అంత.

మ. అలఘుప్రాభవుఁడా నృపాలకుఁడు కన్యారత్నముం గాంచి యు
జ్జ్వలతేజోవిభవంబు మీఱ నమితోత్సాహైకచిత్తంబునం
జలగాజాతకలక్షణజ్ఞలగు మాహా సిద్ధాంతులన్ వేదవే
త్తలరావించి బహూకరించి యడిగెన్ దల్లగ్నభావంబులన్.

శా. ఓవిప్రోత్తములార మీరలిపుడీ యోక్తిన్ విచారింపుఁడీ
మావంశంబున రాజకన్యకలు సామ్రాజ్యాభియోగార్హలై
శ్రీవర్ధిల్లగ నందు రీశిశువువారింబోలి యశ్రాంతమున్
దేవబ్రాహ్మణపూజనాభిరతయై దీపించునో చెప్పరే.

క. నావినియాసైద్ధాంతికు, లావసుధేశ్వరుని జూచి హర్షముతోసం
భావించి పలికి రప్పుడు, ప్రావీణ్యముతోడ శాస్త్రపణితులు మెఱయన్.

క. ఈమానినియాగర్భ, శ్రీమతియై సత్కళావిశేషాత్మకయై
సీమంతవతీమణియై, సీమంతినియనగ ధర బ్రసిద్ధి వహించున్.

సీ. శరధికన్యక రీతి సౌభాగ్యవతియగు భారతిఁ గతి గళాప్రౌఢిమెఱయు
మదనారి నతి మాడ్కి మాంగల్యవతియగు బౌలోమికరణి నంపదలఁ జెందు
దమయంతిలీల సౌందర్యంబు వహియించు రోహిణివలె మించు సుచిరకాంతి
నయ్యరుంధతిపోల్కి నాచారవతియగు సావిత్రికైవడి సాధ్వియగును
విభునితోఁ గూడి తాఁబదివేలయేండ్లు, నఖిల సామ్రాజ్యభోగంబులనుభవించి
యష్టపుత్రుల నొక్క కన్యకను గాంచు, పుణ్యచారిత్రిసీ పుత్రి భూవరేంద్ర.

వ. అని యివ్విధంబున నిజపుత్రికాజాతకఫలంబులు చెప్పిన సైద్ధాంతిక జనంబుల సుధారసోపమానంబులైన భాషణంబు లాకర్ణించి పరమానంద కందళితాంతరంగుండై యాభూపాలుండు వారల ననేకమణిమయ భూషణాంబరంబులం బూజించియున్న సమయంబున.

గీ. అంతనొకధూర్త భూసురుండద్భుతముగ,
దైవగతినిజతుర్దశాబ్దంబునందు
పతివియోగంబుఁ జెందునీ బాలికయనుచుఁ
రాజునకు దెల్పె మది విచారంబు దోఁప.

క. అమ్మాటవజ్రపాతని, భమ్ముగ నాలించి నృపతి బహుతరచింతా
సమ్మూర్ఛితేంద్రియతడెం, దమ్మున నొక్కింత ప్రొద్దు తల్లడమొందెన్.

వ. తదనంతరంబునఁ బ్రాహ్మణవత్సలుండైన యమ్మహీపాలుండు ప్రశస్తంబగు ధైర్యంబవలంబించి సర్వంబు దైవాధీనంబని మనంబున నిశ్చయించి నిశ్శంకుండై యాబ్రాహ్మణుల నిజనివాసంబులకుఁ బోవంబనిచి తానును నభ్యంతర మందిరంబునకుంజని భార్యాసమేతంబుగా నతిప్రేమంబున నక్కన్యకారత్నంబు ననుదినంబును పాలనంబు సేయుచునుండెనంత.

శా. ఆసీమంతిని పౌరజానపద నేత్రానందసంధాత్రియై
శ్రీసౌందర్యవిలాసయై వివిధధాత్రీవర్ధమానాంగియై
హాసోల్లాసముఖాబ్జయై తరుణతారాధీశరేఖాకృతిన్
భాసిల్లెంబితృబాంధవులు సంభావింపనానాటికిన్.

ఉ. ముద్దుమొగంబు మానికము మోవియుఁ దేటమెఱుంగుఁగన్నులు
న్నిద్దపుమేల్మిసొమ్ములును నీలకచంబున జెక్కుటద్దము
ల్పెద్దరికంబుసుద్దును నుబిన్నతనంబునుమీఱియుండగా
ముద్దియనొప్పె బాల్యమున మోహనరూపము గానుపింపగన్.

సీ. చిలికత్తెలనుగూడి సీమంతినీకన్య శైశవక్రీడాపసక్తిఁదగిలి
బొమ్మలపెండ్లిండ్లు నమోదమునఁజేయు ఖురుమై దిగుజ్జనగాళ్లువందు
దులలేనిబంగారుతూఁగుటుయ్యాలలూగును ద్యానవనములనొప్పఁదిరుగు
నువ్వక వాటిలో బాలుపొందవిహరించు బంతంబు మెఱసి చేబంతులాడు
బాయములనాడు పాముల గాయలాడుఁ
బాటలను బాడు వెరిగాయలాటలాడు
మున్నుమున్నుగ బాఁగురు మాఁతలాడు
నామశీలజగన్మోహనాంగియగుచు.

వ॥ ఇవ్విధంబున నారాజకన్యక బాల్యక్రీడావినోదంబులఁ గొంత కాలంబు గడపి పంచమవర్షంబున గురుజనంబుల వలన నక్షర స్వీకరణాది కృత్యముల బహువిధశాస్త్ర గ్రంథ పరిశీలనము గావించి సమస్త విద్యాప్రవీణయు నత్యంత మేధాధురీణయుఁ బ్రౌఢభాషావిజృంభమాణయునైయుండెనంత,

ఉ॥ భూపదుతోఁడ బాల్యమున భూసురవర్యుడు పల్కినట్టి త
ద్భావిఫలప్రకారము యథాస్థితిగా నొకనాటి రేయి ప్ర
స్తావముగాగ జెప్పిన నిజప్రియదూతి కథానులాపనం
బావటుభేకకన్యవిని యంతయునాత్మనఖిముఖంబునన్,

క॥ వినియాభూవరనందన । ఘనతరసంతాపశోక కర్శితయగుచుం
మనమునదహాతహ జెందుచు। జని యెంగురుపత్నియున్న సదనంబునకున్

ఉ॥ ఆయువనీశకన్యచని యాత్మగృహాంతరపీఠమధ్యసం
స్థాయినిశుభ్రకేశసముదాయిని భద్రఫలప్రదాయినిం
శ్రీయుతయాజ్ఞవల్క్యరయని శేఖరహర్షవిధేయినైనమై
త్రేయిని గాంచెనువ్రత పరిశ్రమతుష్టవృషాంకపాయినిన్.

క॥ కనితత్పాదాబ్జములకు। దనఫాలముసోకమ్రొక్కి తల్లివినుమా
నినునేశరణముసొచ్చితి। మనమునగరుణించినన్ను మన్నింపదగున్.

క॥ ఏసత్కర్మ మొనర్చిన। భాసురసౌభాగ్యపదముప్రాపించిశుభో
ల్లాసముగనుండగలిగెను। నాసువ్రతమెఱుఁగబలుకు మనురాగమునన్.

వ॥ అదియునుంగాక దుష్కర్మభయాకులస్వాంత వైభవ దేశశర
ణ్యానైయున్న నన్నుగరుణించి దీర్ఘ సుమంగలినగునట్లుగా ననుగ్రహింప
వలయునని పాదంబులకుఁబ్రణమిల్లియున్న యక్కన్యకారత్నంబు నత్యంత
కారుణ్యదృష్టింజూచి తద్గుణశీలంబు లింతయొప్ప నేయని యగ్గించి యాశు
బాంగికి మనఃప్రియంబుగా మైత్రేయి యిట్లనియె.

క॥ ఓరాజకన్యవినుశ్రీ। గౌరినిశాంకరినిము కంఠయుతముగా
నారాధింపుము భక్తిని। ఘోరాపద్భయములణచి కుశలములొసగున్

గీ॥ సోమవారమునను సురుచిరభక్తితో। నుపవసించిస్నానమొనరజేసి
ధౌతవస్త్రయుగ్మధారణంబొనరించి । శివునుమేశుబూజసేయవలయు.

చ॥ శమదమయుక్తులైవిమల సౌమ్యమనస్కులునైన దాశివా
గమనియమజ్ఞులైవిగత కైతవభావము గల్గిసోమవా
రములు బదోష కాలముల రమ్యతమీఱగషోడశోపచా
రములనుబార్వతీశ్వరుల రంజిలబూజలొనర్పగాదగున్.

క॥ పూజానంతరమునద్విజ। భోజనమొనరించిమఱియు భూసురసతులం
బూజించిహరిద్రాంజన। రాజితసుమకంచుకాంబరములీయదగున్.

క॥ ఎటువంటియాపదల్ప్రసరం । కటములు ప్రాపించినను జగన్నుతమగుధూ
ర్జటిపూజవిడువగూడదు। పటుమతిగావించినను శుభంబగునీకున్.

వ॥ అనిచెప్పి యమ్మహామునిపత్నిసీమంతినింజూచి యేనిమ్మహావ్ర
తఫలంబువివరించెద సావధానంబుగా నాకర్ణింపుమని యిట్లనియె అభిషే
కంబున బాపక్షయంబున బీరపూజనంబునసామ్రాజ్యంబును గంధమాల్యా

షతార్పణంబులవలన సన్మత సౌభాగ్య సౌఖ్యంబులును ధూపదానంబున సౌగంధ్యంబును దీపప్రదానంబున గాంతివిశేషమును నైవేద్యమున మహాభాగ్యమును దాంబూలదానమున సంపత్సమృద్ధియు నమస్కారంబున ధర్మార్థకామమోక్షప్రాప్తియు మంత్రజపంబున నణిమాద్యష్టైశ్వర్యసిదులగు హోమంబున సర్వశోకాభివృద్ధియు బ్రాహ్మణభోజనంబువలన సమస్తదేవతాసంతుష్టియు సువాసినీపూజనంబును దీర్ఘసుమంగలిత్వమునుం గలుగునట్లుగావున నీవిమ్మహావ్రతంబు గావించి భవానీశంకరుల నారాధింపుము తత్ప్రసాదంబున నాపత్సముద్రంబు విస్తరించి విప్రియత్వంబునుం జెందక సుఖమున నుండుదువు శివపూజా మహాత్వమువలన మహా ఘోరశంకటములైన దొలంగునని సోమవారవ్రతప్రభావము దెలియం జెప్పిన నారాజకన్యక సంతుష్టాంతరంగయై యమ్మైత్రేయికి పునఃపునః ప్రణామంబులాచరించి తదనుజ్ఞాతయై క్రమ్మఱ నిజసౌధంబునకు వచ్చి తదాజ్ఞాప్రకారమున నమ్మహావ్రతం బాచరించుచుండెనంత.

సీ॥ చంద్రమండలనిభాస్యంబు గలుగుట జేసి కమలాక్షి శ్రీలక్ష్మి కరణి వెలయు
గాఢిన్యవక్షోజగౌరవంబు సెలంగి గిరిరాజపుత్రి కాకృతి వహించు
ప్రౌఢోక్తిచాతుర్యపాటవంబులు గలిగి వాగ్దేవి సాటియై వన్నె కెక్కు
లలితసౌందర్యకళావిశేషము గాంచి యలరువిల్లునిసతి యనగ బరగు
విశ్వకర్మసృష్టామూల్యవివిధరత్న। జాలనిర్మితధర్మపాంచాలియనగ
వెలసె సంప్రాప్తతారుణ్యవిభవయగుచు నిఖిలగుణపేటి సీమంతినీవధూటి

క॥ ఆ రాజకన్యయభినవ। తారుణ్యవిలాసరేఖ దనరెడు సానల్
దీరిన మధుశరమనగా। క్రాలురుమెఱుంగనగ వెలసి గాంతిస్ఫురణన్.

చిత్రవర్మ సీమంతినికి వివాహంబొనర్చుట.

ఉ॥ లాలితరూపకాంతిశుభ లక్షణలక్ష్మి తగాత్రమైనయా
బాలికగాంచియా స్వజనబాంధవమంత్రి పురోహితప్రధా
నాళిసమేతుడై పరమ హర్షమునీఱగ జిత్రవర్మభూ
పాలకుడాత్మపుత్రికి వివాహము సేయదలంచె వేడ్కతోన్.

క॥ ఆ రాజనందనమహా। కారప్రాభవగభీరదయిర్యాతిశుభా
చారంబులు విని వచ్చిరి। ధారుణిలో గలుగు రాజతనయులు వేడ్కన్.

సీ॥ నరపతోత్తముడైన నలచక్రవర్తికి దమయంతికిని గూర్మితనయుడగుచు
శెలువుగాంచిన యింద్రసేనమహారాజు తనయుడై మదన సౌందర్యుడైన

చంద్రాంగదునిశశిరశ్చంద్రచంద్రాతప చందనామృతపయశ్చంద్రయశుని
బిలిపించియతనికిబ్రియపూర్వకంబుగా సకలబాంధవసమక్షంబునందు
బరమహీనాథసుతులనుబరిహరించి। తనదుప్రియసుతనిచ్చియుద్వాహమొ
ప్పు। జేసెనత్యంతసంతోషచిత్తుడగుచు। జిత్రవర్మక్షమాపాలశేఖరుండు.

ఉ॥ ఆనిషధేంద్రసూనుడుమహామతిమంతుడుచంద్రశేఖర
ధ్యానపరాయణుండుపర తత్త్వవిదుండుగృహీతభార్యుడై
యానలినాక్షికూడి కుసుమాస్త్రజయంతవసంతసంతత
శ్రీనిధియొప్పెనప్పుడు శచీవిభుడయినమహేంద్రుకైవడిన్.

క. ఆచిత్రవర్మగృహమున। వాచస్పతినదృశనీతివర్తనశీలుం
డాచంద్రాంగదుడుండెను। ధీచతురుండగుచుగొన్నిదినములు నెమ్మిన్.

మ॥ అమితోత్సాహముతోడరానుతుడు బాహ్యారామవాటీవిహా
రముగావింపగనోడయెక్కి చనుదేరందైవయోగంబునం
యమునాతోయమునందునాతరి తదీయామూల్యనౌకామహా
హముతోగూడమునింగెభూజనులు హాహాకారముల్సేయగన్.

క॥ కొందఱుజలములమునిగిరి। కొందరుగ్రాహాదంములగూలిరిమరియుం
గొందఱుతీరము జేరిరి। కొందఱుగనుపింపరయిరి కాశ్వేగమునన్.

సీ॥ యమునాజలనిమగ్నుడయ్యెజంద్రాంగదుండనుఘోరవృత్తాంతమాల
కించి। బంధుమిత్రామాత్యపరివారయుతముగా శీఘ్రంబచనుదెంచిచిత్రవ
ర్మ। డత్తీరముననిల్చిదారుణశోకాబ్ధి సంలిప్తచిత్తుడై సంతనొంది। యూన
దీసలిలమందారసిరానుతు గానకబహుదుఃఖకలితుడగుచు,
హామహానుభావహారాజనందన। హాయశోనిధానహాకులీన
యెంతపాపకర్మమేజేసియుంటినో। యెడలువాపెమునలనీశ్వరుండు.

క॥ ఏరీతినిసీమంతిని। నూరార్చునహాభవద్వియోగాతురతా
భీరులమీతలిదండ్రుల। నారయునేనెట్లునేర్తునవనీశసుతా.

గీ॥ పూర్ణిమాసుధాంశుబోలునీనెమ్మోము। గనులచూడకున్నధనములేల
జీవనంబులేలశ్రీవైభవములేల। ననుచువగచుచుండెనవనివిభుడు.

వ॥ ఇట్లుశోకవ్యాకులమానసుండై యమ్మహీపాలుండు నితరవ్యా
పారంబులుమాని బహుప్రకారంబుల విలపింపుచుండునన్నగర పౌరజానపద
జనంబులాబాలవృద్ధంబుగావచ్చి యున్నదీతటంబునబడి హాహారవముల శో
కింపుచుండిరయ్యవసరంబున.

మ॥ గృహసమ్మార్జనధేనుదోహనశిఖి క్షీరాంబుపానక్రియా
దహనప్రజ్వలనప్రదీపజన సంధ్యాస్నానదేవార్చనా
రహితంబయ్యెను జిత్రవర్మపురవర్యంబాదినంబందుదు
స్సహచంద్రాంగదవిప్రయోగభవ శుక్సంతాపితద్వాంతమై.

సీ॥ పరదేశమునకునుండిపతియేగుదెంచిన సంతోషభావమొక్కింతలేదు
కడపటికొకమంచికొడుకుగలిగిననైన సంతోషభావమొక్కింతలేదు
ధనవిహీనునకునిదానంబుదొరికిన సంతోషభావమొక్కింతలేదు
ఏమిచెప్పగవచ్చునయ్యింద్రసేన! నందనువియోగభరమును జెందికుంది
చిత్రవర్మమహీపాలుశీనుగలుగు। సకలజనములునపగతోత్సాహులైరి.

వ॥ అంత నచ్చట నిషధదేశాధ్యక్షుండగు నాయింద్రసేన మహీనాథుండును జారులవలనఁ గర్ణశూలాయమానంబగు నిజతనయవృత్తాంతంబాకర్ణించి యనేకప్రకారంబులం బ్రలాపించుచుండెనంతనన్నగరంబునంగల సమస్తప్రజలును దద్వియోగదుఃఖంబుసహింపంజాలకమహాఘోరాషంబుగా బరిదేవనంబులు చేయువారును శిరోజబంధంబులువీడ శిరస్నానంబులుచేసికొనువారును వక్షస్తాడనములుచేసికొనువారును పరమేశ్వరుండింతదయదప్పవలయునేయనువారును ఇంద్రప్రియదర్శనుండగుచంద్రాంగదకుమారు ముఖావలోకము లేనియిచ్చోట నుండవలయునేయనువారును ప్రాగ్జన్మంబుల నెట్టితపములుచేసితిమోయనువారునునై నిద్రాహారసుఖంబులననుభవింపకయున్నయెడ నప్పురముచిత్రవర్మపురమునుంబోలెనత్యంతకోలాహలసమన్వితంబై యుండెనంత.

గీ॥ సుతవియోగాభితప్తుడైసుక్కిసుక్కి
యడలుచున్నతదీయదాయాదులొకట
నతనిబాధించి తద్రాజ్యమపహరించి
తిగిచియాతుండ్రిసేను బంధించిరంత. వ॥ అంతనిక్కడ.

మ॥ బలుశోకంబున జిత్రవర్మధరణీపాలుండువర్తించిని
శ్చలవైజ్ఞానికులైనవృద్ధజనులాశ్వాసించితత్త్వత్కులం
దెలియం జెప్పగనెట్టకేలకుమహాధీరాత్ముడయిలేచిని
ర్మలభావంబుననాత్మమందిరముఁ జేరఁ వచ్చెదాఁక్రమ్మఱన్.

గీ॥ భూతిలాధీశ్వరుండు జామాతకప్పు
డౌర్ధ్వదైహికకృత్యంబు లాచరింప

భూసురులబంచి యాత్మీయపుత్రికకును
 దత్సమయకార్యములానర్చె దథ్యమనుచు.

ఉ॥ అంతటదండ్రిగేహమున నమ్మానిపత్నియనుజ్ఞ జేసికో ।
మంతినిరాహుదష్టశశి మండలసంయుతి పూర్ణిమానిశా
కాంతవిధంబునందనరి గ్రమ్మఱనావ్రతమాచరింపుచుం
గంతువిరోధిభక్తిమది గల్గిమెలంగెనుధీరచిత్తయై.

క॥ ఈరీతినావధూమణి। గౌరీశంకరులపూజగావింపుచువి
ప్రారాధనమొనరింపగ । నాలయునటువత్సరత్రయముగడచెభువిన్.

వ॥ అనిచెప్పి సూతుండువెండియు నమ్మహామునులకిట్లనియె.

శా॥ కాళిందీసలిలాంతరాళవిని మగ్నస్వాంగుడయివిస్ఫుర
చ్చైత్రేందాభ్రిత్మభవేశభక్తిపరుడవు చంద్రాంగదాఖ్యక్షమా
పాలుండత్తటినీహ్రదంబునజల వ్యాసక్తలక్ష్యయౌవన
శ్రీలాలిత్యలనాగకన్యకల గాంచెందైవయోగంబునన్.

ఉ॥ మానితమందహాసునవ మన్మథరూపవిలాసుశ్రీశివ
ధ్యానపరుంశుభోజ్జ్వలగుణాకరు రాజకుమారుగాంచితం
భీనసరాజకన్యకలు విస్మయమానమనస్కలైఫణి
స్థానమనోహరంబగు రసాతలలోకముజేర్చిరంతటన్.

సీ॥ ఆరసాతలమునందత్యంతరమ్యంబు మణిదీపకోటిసమన్వితంబు
భర్గమిత్రమహేంద్రభవనసంకాశంబు ఫణిఫణారత్నవిభ్రాజితంబు
వజ్రముక్తాఫలవైడూర్యరాజిత ప్రాసాదసాహస్రభాసురంబు
దపనీయతోరణద్వారకవాటంబు చంద్రకాంతోపలస్థలయుతంబు
మంజులంబయిననొకదివ్య మందిరమున
 వంచితంబయిన రత్నసింహాసనమున
బన్నగేంద్రులుగొల్వ గూర్చున్నఘనుసి
 దక్షకునిగాంచె జంద్రాంగదప్రభుండు.

వ॥ వెండియు, నమ్మహానాగేంద్రుండు ఫణాశతసముజ్జ్వలుండును దివ్యాంబరధరుండును దివ్యరత్నకిరీటకుండలమండితుండును నానామణిగణప్రభావిభాసురవిగ్రహుండును సౌందర్యయౌవనవిలాసాతిశోభనుండును దివ్యాభరణభూషితుండును దివ్యచందనచర్చితుండును కాలాగ్నిసంకాశతేజరేడును ననేకపన్నగకుమారసేవ్యమానుండును పన్నగేంద్రకన్యకాసహ

స్త్రీపరివృతుండును దుర్నిరీక్ష్యుండును నైనతక్షక మహాఫణీంద్రుంగనుంగొని యారాజనందనుండమ్మహాత్ముదున్సహతేజంబుచూడంజాలకనిమీలితలోచనుండయియుండి క్రమ్మఱధైర్యంబవలంబించి సభాస్థలంబున సాష్టాంగనమస్కారంబుగావించి కృతాంజలియైయున్న గంధర్వసుందరుండగు నారాజకుమారుంజూచి తక్షకుండు తనమనంబున గొంతతడవాలోచించి,

క॥ ఈరాజెవ్వఁడువీనికిఁ। జేరేమియొయిచటనుండుబెంపుగవీనిన్
మీరిచటికిఁగొనితెచ్చిన। కారణమేమనుచునాగకన్యలనడిగెన్.

వ॥ అనియడిగిన దక్షకునితో నాగకన్యకలిట్లనిరి.

సీ॥ యమునలోనజలక్రీడలాడుచుండ। నీరమునసుండియుచటకే తేరచూచి
యిచ్చటికిమేము దెచ్చితిమింతెకాని।ఇతనికులగోత్రనామంబు లెఱుగమధిప.

క॥ అనవుడునాతక్షకుడి। ట్లనియో రాసుతునితోడ నతిసుందరయా
వనశాలివినీ వెవ్వడ। వనవుడునతడిట్లులనియె నాతనితోడన్.

సీ॥ భుజగేంద్రవిన్నవయ్యాభూతలంబున ప్రసిద్ధంబయిననిషధదేశంబునందు
దమయంతివల్లభుండనబేరుగాంచిన నలమహారాజునకగ్రతనయు
డింద్రసేనుండమ్మహీనాథుతనయుండ జంద్రాంగదాభిఖ్య జగతివెలసి
వరనవోఢుండనైశ్వశురాలయంబున మఱువవతోనుండియొక్కనాడు
తేలగానావయెక్కి వాహ్యాళివెడలి। యమునలోరాగదైవయోగమునజేసి
నీటమునిగినజూచిమన్నించియచటి। సతులు దెచ్చిరినీసభాస్థానమునకు.

చ॥ పలువుగబూర్వజన్మమున పుణ్యములెన్నియొనర్చినాడనో
సలలితదానధర్మములు సద్గురుసేవలుచేసియుంటినో
వెలయగదీర్ఘయాత్రలును వినపర్వలుసల్పినాడనో.
తలపగదావకీనమగు దర్శనమబ్బెభుజంగనాయకా.

క॥ ధన్యుడగుణగణ్యుడజన। మాన్యుడనైతినిమహాత్మ మామకభాగ్యం
బన్యులకుగలదెఫణిరా। జన్యకృతార్థుండనైతి నత్యముగాగన్,

క॥ మాపెద్దలుగైవల్య। ప్రాప్తులైరదియుగాక భవదీయకృపా
కూపారమువెల్లువగా। నాపైబ్రవహించెనేమనంగలవాడన్.

వ॥ అనిపలికిమఱియునిట్లనియో మహాత్మా నీవుమహానుభావుండవునిఖిలసురాసుర గంధర్వచారణప్రముఖాయమానుండవు శరణాగతరక్షకుండవు గావునభవన్మహామహిమంబులు దెలిసివర్ణింప నేనెంతటివాడ నన్ను గటాక్షించి రక్షింపవలయునని బహువిధంబుల నన్నుతింపుచువినయవినమి

తచ్ఛిరస్కుఁడయి ముకుళీకృతకరకమలుండయియున్న యారాజనందనుమృదు
రగంభీరభాషణంబులవలన సంతోషితస్వాంతుండయితక్షకుండు గ్రమ్మఱ
నక్కుమారునకిట్లనియె.

ఉ॥ ఓవసుధాధినాయక కులోద్వహ నీకభయంబొసంగుదన్
గేవలభక్తి నాత్మఁబరికింపుచు ముప్పదిమూడుకోట్లదే
వావళిలోనమానసిక వాచిక కాయిక శుద్ధిగల్గియే
దేవుఁబూజసేయుదువు ధీరుఁడవై వచియింపుమేర్పడన్.

గీ॥ అనిననాతఁడిట్లనియె దక్షకునకు
వినుభుజంగరాజ విమలతేజ
యీప్రపంచమునకు నెవ్వఁడీశ్వరుఁడుమా
కతఁడుపూజ్యుఁడయ్యె మతిఁదలంప.

క॥ ఏదేవుఁడుసురలందును। నాదేవుండనఁగ బరఁగు నట్టియుమేశు
న్వేదాంతవేద్యునభవుని। సాదరమునభక్తి బూజసలుపుదుమెప్పుడున్.

ఉ॥ ఎవ్వని రాజసంబున బ్రజేశ్వరుఁడీజగముల్సృజించెనో
ఎవ్వనిసాత్త్వికంబున రమేశుఁడు పోషణసేయుచుండునో
ఎవ్వనితామసంబును వహించినరుద్రుఁడు సంహరించునో
ఎవ్వఁడచింత్యుఁడట్టి పరమేశ్వరునిం భజియింతుమెప్పుడున్.

గీ॥ ధాతలకునెల్లధాతయైమొదనరునెవఁడు। గారణంబునకెప్పుడు కారణంబు
దేజములకెల్లనెవ్వఁడు దేజమగుచు। నట్టియభవుండెమాకుదిక్కగుదలంప.

క॥ తానంతటనుండియును। జ్ఞానవిహీనులకుదూల సంచారుండై
కానబడకుండునేవిభుఁ। డానమరాలథాముఁడయినహరుబూజింతున్.

మ॥ ధరణీవారికృశానుమారుతవియత్ఖద్యోతచంద్రాగ్నిమ
త్పురుషోత్తముగాననేవిభునకున్మూర్త్యష్టకంబయ్యె భా
స్కరచంద్రాగ్నులు నేమహాత్మునయనోకారంబులైయొప్పిర
ప్పరమాత్ముండగు శంకరుండుముని సంభావ్యుండు పూజ్యుండగున్.

క॥ కొండఱుక్షేత్రజ్ఞుండన। గొందరుపరమాత్ముఁడనఁగ కూటస్థుడనం
గొందరుసాక్షియనంగను। గొందరుభిన్నుండ వెలయు గుశలుదలంతున్.

క॥ ఏదేవుననుగ్రహమును। భేదంబులలేకబుధులు గిరిజేంద్రబ
హ్మాదిపదంబులనైనను। సాదరమతిగోరరట్టి సాంబుభజింతున్.

సీ॥ ఎవ్వనిరూపంబునేవేళలందయిన వేదాంతమృగ్యమై వెలయుచుండు

ఎవ్వనినామంబులే ప్రొద్దునుడివిన తాపత్రయంబులుదలగిపోవు
నెవ్వనిశిరమునం దెప్పుడుసురనది పుష్పదామాకృతి బొసగుచుండు
నెవ్వనిగేహినియీజగత్త్రమున జగదంబయనగ బ్రశస్తిగాంచె
నెవ్వానికిగుండలంబులై యొనగుచుండు
వాసుకియు దక్షకుండును భాసురముగ—
నట్టిఖండేందుధరుడు మహామహుండు
శివుడు పూజ్యుండు మాకుబ్రసిద్ధముగను.

సీ॥ ఏదేవుపదపద్మమెలమితో నిగమాంత చూడామణీస్ఫూర్తిఁ జొంపుమీ
ఱయు। నేగిరీశునిమూర్తి యోగీంద్రసభలలో ననవరతంబు ప్రఖ్యాతిగాం
చు। నేమహామహుదివ్యసామర్థ్యమహిమల సర్వేశ్వరత్వంబు సంఘటిం
చు। నేపురుషశ్రేష్ఠుడేకరూపంబున జగదంతరాత్మయైసంచరించు। నట్టిమృ
త్యుంజయుండుమహానుభావు। డప్రమేయుడచింత్యుడవంతుడభవు। ఆదిమ
ధ్యాంతరహితుడనాదిపురుషు। డయినపశుపతిపూజార్హుడహిమలేంద్రా

వ॥ అనియివ్విధంబునంబలికిన జంద్రాంగదుభాషణంబులాకర్ణిం
చి ప్రమోదమానమానసుండయి మహాదేవభక్తితత్పరుండగు తక్షకుం
డుగ్రమ్మఱ రాజనందను నవలోకించియిట్లనియె.

క॥ జలజభవాదులకైనను। దెలియని యర్థంబుమాకు దెలియంగనహో
తెలిపితివిశైవతత్త్వము। గలరేనీవంటిఘనులు గాంభీర్యనిధీ.

మ॥ ఇదిపాతాళముమజ్జరామరణ రాహిత్యంబుదేవాసుర
ప్రదరాభేద్యమువిశ్వకర్మరచిత ప్రాసాదయుక్తంబునం
పదుదారంబును బన్నగాలయము భాస్వద్రత్నదీపప్రభా
స్పదమీభోగవతీపురంబున మహోత్సాహంబులోనుండుమీ.

ఉ॥ ఇచ్చటిపాదపాళిదగ నెన్నగఁగల్పతరుప్రభావమా
నిచ్చటిదీర్ఘికాజలము లిక్షుదుదివ్యసుధారసంబులా
నిచ్చటినాగకన్యకల హీనవిలాసినులల్లుగానని
విచ్చటనుండిసౌఖ్యముల నేకములందుము నిర్భయుండవై.

క॥ అనిపలికినయాతక్షకు। గనుగొనిరాజన్యసుతుడు గ్రమ్మఱబలికెన్
వనజాతాసనశల్కి। ఘనమణీమంజీరనాద కలనార్భటులన్,

శా॥ ఆకర్ణింపుమునాదువిన్నపము సర్వాధ్యక్షభోగాగ్రగ
ణ్యాకల్పాంగమదేకపుత్రకులునై నాతల్లియుందండ్రియున్

శోకప్రాప్తినిగుందుచుందుదురు సంక్షోభించుమత్పత్నియుం
నీకన్యారలకున్మనఃప్రియమునే గావించెదం గమ్మలన్,

చ॥ అదియునుగాక నాహితులు నత్తయుమామయుబంధుకోటులుం
హృదయములందుజింతిలుచు నెప్పుడుశోకభరంబు జెందియుం
దుదురటుగాన బాలుడ బుధుండనుమి మ్మొకటేను వేడెదం
సదయతనన్నుమీరిపుడు దయ్యనవారల జేర్పగాదగున్.

క॥ మావారలునన్నపగత। జీవుండనితలచిచింత జేకురియాలో
దైవవశంబునబ్రతికిరో। చావునకుందెగిరొ యేమి చందముతెలియన్.

వ॥ అట్లుగాన బహుదినంబు లిచ్చటనుండుట నాకుధర్మంబుగా
దు మర్త్యలోకంబునకుబోవునట్లుగా ననుగ్రహింపవలయునని ప్రార్థింపు
చున్న యన్నరదేవనందను వాక్యంబులకు నంతసిల్లి తత్క్షణం బట్లసేయుదు
నని కారుణ్యకటాక్షవీక్షణంబుల నతనినాదరించి.

క॥ దివ్యమణిభూషణంబుల। దివ్యాంబరదామగంధతిలకాదులచే
దివ్యసమానునిగాసుతు। భవ్యమతింబూజచేసె బన్నగపతియున్.

చ॥ హరియనుదక్షకుండుబహు మానముగానొక కామగమానమా
తురగముచంద్రహాసమును దూణయుగంబునొసంగి క్రమ్మఱం
నిరుపమరత్నభూషణ మణిప్రకరాంబరవాహనార్థము
ద్ధతబలునొక్కరక్కమని దోడ్పడబంపెగృహారసంబునన్,

క॥ అప్పుడురాజకుమారుని। దప్పకవీక్షించిపలికె దక్షకుడోగినీ
వెప్పుడుమదిలోదలచెద। వప్పుడ సేవత్తునను చు నభయమునొసగెన్.

ఉ॥ వెండియుదక్షకుండు ప్రతివీరమహాబలసామజాధిరా
ణ్మండలకేసరింనిజకుమారుని ధీరునిజూచిపల్కె నా
ఖండలవాజిసన్నిభము కామగమైనహయంబునెక్కి భూ
మండలికేగుమానృపకుమార సహాయుడ వైరయంబునకై.

వ॥ అనియిట్లు వీడుకొల్పిననమ్మువ్వురుం దక్షకునకుం బ్రదక్షిణనమ
స్కారంబులాచరించి యమ్మహాత్ముని యనుజ్ఞవడసి తత్క్షణంబ.

క॥ ప్రముదయుబుననమ్మువ్వురు। బ్రమథాధిపపాదపద్మభజనోత్సుకులై
యమునాజలములవెలువడి। నిమిషంబునవచ్చిరపుడు నిశ్చలమతులై.

శా॥ కాళిందీతటసీమ వాయుజవ కంఖాణాదిహృత్స్థితిన్
లీలోద్యానవిహారముల్ సలుపుచుం నిశ్చింతుడై యుండగా

నాలోనవచ్చెనఖిమునుల్గొలువ స్నానార్థంబు గాసతిక్రియా
శీలంబొప్పఁగ భూసురాంగనలతో సీమంతినీసాధ్వియుఁన్.

సీ॥ ఆనదీతీరంబునందు దర్పకుఁబోలు నతిమోహనాకారుఁడైనవాని
నరరూపులైనపన్నగదానవులఁగూడి విహరించునాఁటి భూవిభుకుమారు
దివ్యాభరణదీప్తదేహంబుగలవాని మొలకనవ్వులుగలమోమువాని
సుమమాలికాగంధఘుమఘుమామోదంబు దశదిగంతంబులఁ గొనగువాని,
లసదపూర్వాకృతివిలాస మొనగువాని। గాన్చి విస్మితచిత్తయై యంబుకంఠి
సాధ్వి సీమంతినీకాంత సద్విలాస। లోచనంబుల నాతనిఁ జూచుచుండె॥

ఉ॥ ఆ రాజేంద్రుఁడు గంధమాత్రరహితం దృక్కాంజనాపాంగికం
గారప్రాభవహీనగాత్రి గళిత గ్రైవేయహారాదికం
దూరీభూతశుభాంగరాగతిలకం దుర్వారశోకాదికం
సార్థాచారపరాయణంగని యొనా సాధ్వీంవిచిత్రంబుగన్.

గీ॥ కాంచిదృష్టపూర్వగా నిశ్చయము చేసి। హాయముడిగ్గియాలకాంగిబిలచి
కువలయేశ్వరుండు గూర్చుండనియమించి యింపమీరఁబలికెనిట్టులనియె

క॥ వనితా నీ వెవ్వరవసి। జనకుని పేరేమి యెవరి సతివే మిట్టై
ఘనశోకము బాల్యంబున। జనియించెను దెలియఁబలుకు సత్యముగాఁగన్.

క॥ అనిసస్నేహముగాఁ బలి। కిన యావిభుఁ జూచి యశ్రుకీలితనిజలో
చనయై యంజలియగుచును। వనజేక్షణ యూరకుండె వచనరహితయై.

గీ॥ అంతఁ దద్వయస్యయా రాజనందను। గాంచి మధురవచనగారవమున
యాతధూటిచరిత మాద్యంతయుఁ తమ్ముగా। దెలియఁబల్కె నపుడు దేటపడఁగ.

సీ॥ ఓ మహాత్మ కవిమీమాంసి సీమంతి నియనంగ జెలువుగాంచు
నీ కాంతజనకుండు లోకప్రసిద్ధిగాఁ జిత్రవర్మయనంగ ధాత్రివేలయు
నింద్రసేనుకుమారు చంద్రాంగదుఁడు భర్త నిషధాధినాథుఁడు నిక్కముగ
ను, ఈ వధూమణిపతి దైవయోగంబున యమునాజలనిమగ్నుఁడయ్యెఁగాన
నతని రాజ్యంబు దాయాదులపహరించి। తల్లిదండ్రులఁబట్టిబంధన మొనర్చి
రట్లుగావున నీ యింతి యధిక శోక। తప్తయై యుండె వత్సరత్రయముగడచె.

గీ॥ సోమవారంబునందు నీసుదతి యిప్పుడు। సమ్మతంబుగ పార్వతీశ్వరులపూజ
సేయుగావున నిపుడభిషేచనార్థ। మరుగుదెంచె దృఢవ్రతయగుటచేసి.

వ॥ అని చెప్పి నాతుండిట్లని యె నట్లు సఖిముఖంబున దన వృత్తాం
తంబున దనవృత్తాంతంబు సర్వంబు దెలియఁజెప్పి క్రమ్మఱ నా రాజకుమా

రునిచూచి శీమంతినివారికిట్లనియె.

కం॥ శ్రీరంజిలనవమదనా! కారుండవొకిన్నరుడవో గంధర్వుడవో
చారణుడవో మనుజుడవో! నారెవ్వరునీదుపార్శ్వసఖులుదలపఁగ.

కం॥ ఇత్తెఱఁగునబలుమఱునా! వృత్తాంతతయడిగెదీవు విశదంబుగలో
కోత్తరసస్నేహముగా! నిత్తఱినను జూచినావా యెన్నఁడయినఁగ.

కం॥ ఈవార్తఁ దెలియబలుకఁగ! గావలయును విస్తరముగ గారుణ్యముతో
నేవేళనైనబుధులు! మావాక్యములాడఁజనరు సకలవిధములన్.

వ॥ అనియివ్విధంబున నారాజపుత్రిక యన్నరేంద్రనందనుతో సల్లాపంబు లొనరింపుచు బాష్పపూరితలోచనయు గద్గదకంఠయు మోహమూర్ఛాపరవశయునై ధరణీతలమునఁ బడియున్న నిజకళత్రము నీక్షించి చంద్రాంగదుండును శోకాకులితమానసుండై మౌనంబున ముహూర్తమాత్రంబుండి తదనంతరంబున నమృతోపమానంబులగు భాషణంబుల నయ్యింతి మూరడిల్లంబలికి తత్పాణిగ్రహణంబు గావించియిట్లనియె. నేముగామగమనంబునఁ బ్రకాశించు సిద్ధులము నిర్భరసురక్షితుండనయియున్నవాఁడ నొక్కయెడ మేమిసపురము నైశ్యంబుగా నుండుదుము అతండును రెండు మూడు దినంబులకు నిందు రాగలండు నీవునుసతండునుగలసి సకలసామ్రాజ్యసుఖములనుభవించెదరు శ్రీసదాశివుపాదంబులాన నామాట నిజమ్ముగానమ్మి శోకంబుమానియుండుమని పలికిన నతనిమధురవచనములకు మూరడిల్లి విస్మయంబుదీపింప సంభ్రమాశ్చర్యచింతనయనంబుల నారాజనందనుం దప్పక చూచుచు దనమనంబున నిట్లని వితర్కించె,

మ॥ ఇతని ప్రౌఢమదీయభర్తయగు గాదేని మహాప్రేమసం
గతమైయుండు నెనామనంబదియునుం గాకన్నిజాకారశీ
లత నేతెంతు రెయన్యులో గతులేలాతోచెనా బుద్ధికా
యతసౌందర్యుడిలెండు ధూర్తజనుడో యక్షుండో గంధర్వుడో,

మ॥ శమనాగారముఁ జేరియున్నపతి సాక్షాత్కారుడయ్యెన్మతి
భ్రమయో మోహమొ స్వప్నమో యదియథార్థంబో విచారింపని
క్క్రముగా నేనొనరించునట్టి విలసన్నారీశపూజావిధా
నము నార్థంబో నిరర్థకంబో తలపం నాభాగ్యమెట్లున్నదో.

సీ॥ మునిపత్ని వాత్సల్యమున దేశించె రంజిల్లసోమవారవ్రతంబు
నేటువంటియాపద లేతెంచియున్నను శివపూజదృఢభక్తి జేయుమనుచు

సమ్మతంబుగదవాజ్ఞాప్రకారంబున విధువత్ప్రవతముగావింతుగాన
బరగనుమాహేశ్వరులుసన్మాంగల్య సిద్ధిగల్గగకృపజేసిరోక్కొ
యదియుగానే నాకుబదివేలవత్సరంబు। లధిపుత్రోదసౌఖ్యమబ్బునట్లు
ద్విజులువల్కు బెల్లనిజమయ్యెగాబోలు। నీశ్వరుండుదక్క నెవ్వడెఱుగు

మ॥ లలితాకారపయఃప్రపూరనుగుణాభావస్వరవ్యంజనం
బులనీతండుమదీయభర్తకరణిం బొల్పారెనంభావ్యభా
వ్యలఘుశ్రీఫలనిశ్చయంబులఖగ వ్యాహారగాళీవచః
కలనాదంబులువామలోచనభుజాకంపంబులుండెల్పెడిక.

గీ॥ ఫాలలోచనుండుపార్వతీనాథుండు। శంకరుండుదగప్రసన్నుడయిన
భాగ్యధారులయినమానవావళులకు।భూమిలోనసాధ్యమేమిగలదు.

వ॥ అనివితర్కింపుచు డోలాయమానమానసయై యా శీమంతినీ నతికరగ్రహణమాత్ర పులకీకృతాంగియు గళదశ్రు నమ్మిశ్రితా పాంగియు లజ్జానమ్రముఖియునైయున్న యాశుభాంగి కణ్ణదేశంబు నగించి ప్రహస్యంబుగా నీవువిషాదంబుజెందవలదు నీవెల్లభుంగూడిసుఖంబుననుండగలవు ఏనుదజ్జనినీజలకులకునలనికుశలవార్త యొఱింగింపంబో యెదననివలికి క్రమ్మఱతురంగాదియూథుండై తనసహాయులంగూడితత్క్షణంబుననిజపురోపకంఠవనమునకువచ్చి యచ్చటనిలిచి తక్షకపుత్రుడయిన యశ్వసేనునింబిలిచినీవుమదీయజాతులకడకుంజని వారలకుమదాగమనం బెఱింగింపవలయు బోయిరమ్మనిపనిచిన నతండునువల్లెయని యతిత్వరితమునజను దెంచితత్సభాసీనులైయున్న వారలంగనియిట్లనియె.

సీ॥ యమునాజలనిమగ్నుడై నచంద్రాంగదుం డహిలోకమునసుండి యరు
గుదెంచి। పురసమీపమునభాసురశౌర్యధుర్యుడై యుపవనంబుననిల్చి యు
న్నవాడు । భానుతేజునినింద్ర సేనమహారాజు బంధముక్తునిజేసిపనుపవల
యు । శీఘ్రింటుగా రాజ సింహాసనమువిహారు విడువుడు చక్కగా విడురేని।
యానృపాలతనూభవుడరుగుదెంచి।తత్క్షణాహీంద్రదత్తదుర్దమకృపాణ
ధారభవదీయశిరములుధరణిగూల్చి।లీలనిజరాజ్యపదముపాలింపగలడు,

ఉ॥ అంగజసుందరాంగుడుమహాహితసైన్యవిభంగుడయినచం
ద్రాంగదరాజనందనుడు తక్షకుచేబహుమానమందిహా
రంగధరావతంసుకృప గ్రమ్మఱవచ్చెధరిత్రికాత్మను
ప్పొంగుచునేనహీంద్రవర పుత్రుడమిత్రతదత్సహాయుడన్.

క॥ ఆసిఁ జెప్పిన దాయాదులు। విని నంతభయంబుఁ జెంది విస్మయమున వా
రనుకూలవృత్తిమెత్త్రే। లని పొగడిరి చలితహృదయులై విభ్రాంతిన్.

శా॥ అంతం జత్వరితంబుగా నతిగి వారయ్యింద్రసేనక్షమా
కాంతుం స్వీయసతీసమేతుగని వేగస్సత్తునిం జేసియ
త్యంతప్రేమ దనీయపుత్రకథనా ద్యంతంబుగాఁ దెల్పి సం
సంతోషార్ణవమగ్నచిత్తుని మది నాశ్చర్యంబు సంధిల్లగన్.

క॥ ఆక్షణమున బురజనులును। రక్షితుఁడై వచ్చినట్టి రాజతనూజుఁ
వీక్షించి సంతసిల్లిరి। నిక్షేపము గన్నభంగి నిర్మలమతులై.

గీ॥ మదనసన్నిభుఁడై నకుమారుఁ డపుడు। లీల జనుదెంచెనను బాలకీ లాలకించి
రాజపత్నియు రాజు హర్షాతిరేక। పరవశత చే బ్రపంచంబు మఱచి రంత.

ఉ॥ అప్పుడు మంత్రులాప్తజను లార్యపురోహితభృత్యసంఘముల్
దప్పక వచ్చి రాసుతుని దర్శనమేర్పడఁ జేసి కౌతుకం
బుప్పతిలంగ దోద్యాన శుభోజ్జ్వలతూర్యరవంబు మ్రోయ మే
లొప్పగ వచ్చిరందఱు మహోన్నతరాజగృహంబుఁ జేరగన్.

ఉ॥ పల్లవపాణులాడుచును బాడుచు లాజలు నక్షతంబులుం
జల్లుచు రాగ పౌరజనసంఘము చుట్టును గొల్వ ధారుణీ
వల్లభనందనుండు విభవంబలరం జనుదెంచి తండ్రికిం
దల్లికి సాగి మ్రొక్కగను దమ్ముల బాష్పజలంబులొల్కగన్. అంత,

క॥ చంద్రాంగదు నభినవమణి। చంద్రాంగదు గౌగిలించి స్వస్తియొసగిరా
చంద్రార్కము వర్ధిలుమని। చంద్రార్కసమాఖ్యులతని జననీజనకుల్.

శా॥ నష్టంబైన మహాధనంబు హృదయానందంబుగాఁ గ్రమ్మఱన్
దృష్టంబైన విధంబున న్స్మరలఁ జేతెంచె న్నరేంద్రాత్మజుం
డష్టైశ్వర్యధురంధరుండనుచు నాహా యెంతపుణ్యాత్ము లీ
శిష్టాచారుని తల్లిదండ్రులని శ్లాఘించె జనంబంతయున్.

క॥ అనిషధపురంబునం గలు। మానవులు ప్రమోదమానమానసులగుచుం
శ్రీనిలయుని జంద్రాంగదు। భానుప్రభు గనిరి నేత్రపర్వము గాగన్.

క॥ గరుడుని గన్న మహాహులు। తరణి గ్రహరాజు నుగ్రగ్రహముల రీతిం
బరనృపతులు చంద్రాంగదు। నరపతిఁ గడు మెలగిరపుడు సమతత్వమునన్,

వ॥ అయ్యవసరమున బరమేశ్వరు కృపాకటాక్షమున పునఃప్రాప్తని
జసూనుండయిన యింద్రసేనుండు పరమాహ్లాదంబున రుద్రాభిషేకములు

ను సమస్త దేవతామహోత్సవములును నఖండ దీపారాధనములును భూ
సురసమారాధనమును నపరిమిత సువర్ణ దానములు గావించి నిజకుమార
బంధుజన సమేతముగా మృష్టాన్నపానములం దృప్తిం బొంది యిష్టాను
లాపములం బ్రొద్దుగడుపుచు సుఖగోష్ఠినుండెనంత.

క॥ మరునాడరుణోదయమున। సరసతరాహ్నికముదీర్చి జగతీపతి భూ
సురబంధుమిత్రయుతముగ। బరువడి కూర్చుండె దత్సభామధ్యమునన్.

శా॥ కాళిందీసలిలాంతరాళమున నాగస్థానముం జేరి ర
త్నాలంకారచయంబులెల్ల తక్షకమహానాగేంద్రుచే గాంచుచు న
చ్ఛాలీలం జనుదెంచి నేడు మరలం జంద్రాంగదుండంచు నే
లీలంబంపెను జిత్రవర్మ కడకున్ రేఖార్థసంవాహులన్.

సీ॥ సత్ప్రాణుడై యున్న చంద్రాంగదుని వార్త విశ్రుతంబుగా విని చిత్రవర్మ
సంతతచింతావిచారంబులను మాని సకలబాంధవమిత్ర సహితముగను
బౌరులు సంతోషపారవశ్యము నొంది సొంపుదీపింప జాటింపబనిచె
శేఖార్థవాహకాళికి బ్రీతి మృష్టాన్న రాజితాభరణాంబరంబులొసగ
యపుడు నిజపుత్రి రావించి కృపదలిర్ప
బూర్వభూషిత నవరత్నభూషణములు
మేపళ్ళంగార మొనరించి మేరుధీరు
డతడు హర్షాంబునిధి నోలలాడుచుండె.

వ॥ ఆసమయమున,

శా॥ యమునాస్నానమొనర్పబోవునెడ నశ్వారూఢుడై వచ్చి నె
య్యముతో మత్కరమంటికొన్ని హిత వాక్యంబుల్ ప్రసంగించి చ
న్నమహాత్ముండె మదీయభర్తయని యానందించె జంద్రాంగద
ప్రదారత్నము శాంకరవ్రత మహత్త్వం బాత్మ భావించుచున్.

ఉ॥ నెమ్మది జిత్రవర్మ ధరణీపతి శంకరశాలకరీనివా
సమ్ములయందునుత్సవము సల్పుటకై తగువారిబంచి చి
త్తమున బ్రేమ దోపగ హితమ్ముగ నల్లుని చూచు వాంఛ శీ
ఘ్రమ్మున నేగి తోడుకొని రాబనిచెన్ నిజమంత్రివర్గమున్,

వ॥ ఇట్లు పంపినవారలు నతిత్వరితంబున నిషధనగరమునకుం జని చం
ద్రాంగదసమేతుండై యున్న యింద్రసేనమహీవల్లభుం గాంచి పరమానంద
కందళితహృదయారవిందులై యారాజునకిట్లనిరి.

గీ॥ ఇంద్రసేనమహీశ దేవేంద్రవిభవ। చిత్రవర్మధరాధిప శేఖరుండు
తనదుజామాతఁజూడఁ జిత్తమునఁదలఁచి। నెమ్మిమముబంపెనీదుసాన్నిధ్యమునకు
క॥ కైరవహితురాకఁ గనుఁ జ। కోరంబులుతరుణిరాక కనుఁగోకంబు
ల్గోరుచునుండువిధంబున। నీరాకసుతురాకకలరు నెల్లజనంబుల్,
క॥ కావుననికనాలస్యము। గావలవదుసత్వరంబు గాఁబనుపుమనం
భూవరుడుసమ్మతంబుగ। వేవేగమెయాజ్ఞయొసఁగె వేడ్కచెలంగన్.

వ॥ ఇట్లుచంద్రాంగదుండు నిజజనకుచేత ననుజ్ఞాతుండై తల్లిదండ్రులకు బ్రణామంబులు గావించి భూసురాశీర్వాదంబులు బేరీ భాంకారరవంబులుచెలంగ దక్షకాహిందద త్తంబైన యశ్వరత్నంబునెక్కి తత్కుమారుండైన యశ్వసేనుండు దనకునర్మసఖుండుగా ననేక సేనాసమేతుండై బహువిధజనపదఘనారణ్య పర్వతనదీనదంబులుగడచి కతిపయదినములకు జిత్రవర్మపురమునకుం జేరవచ్చెనంత.

సీ॥ ఆభేరికారావమువ్వడాకర్ణించి పౌరులుసంతోష భరితులగుచు
జనుదెంచిమొదురేగిసాధువాదంబుల నభినుతిగావించిశుభములెసఁగ
వందనాశ్లేషణాస్త్రీభాషణములు గడుమైత్రిమెలఁగిరి ఘనతమెఱయ
నప్పురవీధిపుణ్యాంగనాజనములు నవరత్ననీరాజనంబులొసఁగ
గమలనేత్రలుసౌధభాగములనుండి
నరభసంబుగ సేసలు చల్లుచుండ
భవ్యమైనమహేంద్ర వైభవముదనర
వచ్చెఁజంద్రాంగదుడు చిత్రవర్మసభకు,

వ॥ ఆసమయంబున.

శా॥ ప్రౌఢోక్తిప్రతిభాషణేంద్రుడఖిల ప్రత్యర్థిసేనామద
వ్యూఢోగ్రద్విపసింహుడర్థికవి పక్షోదగపూజాక్రియా
బాఢప్రజ్ఞుడు చిత్రవర్మధరణీ పాలుండు చంద్రాంగదుం
గాఢాలింగితుగానొనర్చెనపు డుత్కంఠాయతస్వాంతుడై.

క॥ భానుప్రభుడగునిష్షధ। క్ష్మానాథుడుచిత్రవర్మమహితపదములన్
సానందాశ్రుజలంబుల। దానప్పుడుకడిగెవినమితశిరస్కుండై।

గీ॥ అత్తలకుమ్రొక్కి వెండియు నాప్తులైన
బాంధవులకునుహితులకు బ్రాహ్మణులకు
వందనములాచరించినవారలతనిఁగాంచిజయవాక్యములనుదీవించిరంత

సీమంతినీ పునర్వివాహోత్సవము.

మ॥ పునరుద్వాహము సేయగాదలచి యాభూపాలచంద్రుండు భూ
జనసన్మాన్యులు భూసురోత్తములు రాపశ్రేష్ఠులుం దానుశా
స్త్రోక్తార్థక్రియ నిశ్చయించి విలసత్సౌధంబులం దోరణో
భనమైయుండ నొనర్చె నప్పుడు సుహృద్బంధుప్రజల్మెచ్చగన్,

క॥ భూసురభామినులు మహో। ల్లాసంబున భద్రగీత లలితోక్తులతో
సేసలు చల్లగ రత్నపు। యాసనమున రాకుమారు డటు కూర్చుండెన్.

సీ॥ కమనీయతరశశిరత్నమయరాకాచంద్రబింబంబు శ్రీయముఖాబ్జంబు వెల
యు। ప్రభాతతపేశావిరాజత్సరోజాత సామ్యంబులైన లోచనములు లర
వక్షావసరరవిభాస్వత్తటిద్వల్లి కామానితంబగు మమ్మేను దనర
దిమిరబంధురసితిధిని దారకలమాడ్కి వేణిభదితపుష్ప వితతులమర
విశ్వకర్మవినిర్మితవివిధరత్న। చిత్రితసజీవసాలభంజికయనంగ
వచ్చి కూర్చుండె జీవితేశ్వరునికుడి। నిర్మలాపాంగి సీమంతినీలతాంగి,

క॥ శృంగారశేఖరులకును। మాంగల్యధురీణులకును మానధనులకుం
బంగారుపళ్ళెరంబుల। మంగళహారతులనిడిరి మంజులవాణుల్.

క॥ ఆభోగయౌవనులకును। ప్రాభవధుర్యులకు సురభి భరితైలములన్
శోభనములు పాడుచు మే। మాభలు దలలంటిరపుడు మంజులఫణితిన్.

క॥ కింకిణిరాజత్కరులకు। బంకజనేత్రులకు పుణ్యభాగులకును ధరా
శంకరభక్తులకప్పుడు। సుంకులు చల్లిరి శశాంకసుందరవదనల్.

క॥ పన్నగజాతీరనసం। పన్నంబుగ నలుగుబెట్టి మందోష్ణంబౌ
పన్నీట జలకమాడ్చిరి। కన్నియకును రాకుమారునకు గామినులంతన్.

గీ॥ సుందరాంగులకును శుభచరిత్రులకును। రాజదంపతులకు దేజమలర
ధౌతవస్త్రములను దడియార్చి రప్పుడు। హరిణనయనలధికహర్షమునను.

సీ॥ కట్టంగ సిచ్చిరి కనకాంబరంబులు గమకించు సుందరాకారులకును
లలితార్ద్రకళిఫాలఫలకంబులను దివ్యతిలకముల్దిద్దిరి ధీరులకును
ఘుమఘుమయామోదగంధములలందిరి మేన గుణరత్నవిధులకు గొప్పమీర
మిగుల పుష్పదామములు పొంపుగ నలంకారంబు గావించిరి రతివలు భువ
యశులకు హారనూపురకటకమణికంకణాంగదాది భూషణంబులు దొడిగిరి బుధనుతు
లకు। నీపితంబుగ చెక్కిట దృష్టిచుక్క। లింపుగనొనర్చి రారాజదంపతులకు.

వ॥ ఇవ్విధమున నవ్వధూవరు లత్యంత శృంగారాభిరాములై యా-

క్షణమున భేరీమృదంగాదితూర్యరవంబులును ననేకబ్రాహ్మణ పుణ్యాహ ఘోషంబులును పుణ్యాంగనాసహస్రమధురగీతనిస్వనంబులును వందిమాగ ధ స్తవనాదములుం జెలంగ గల్యాణవేదికాతలమున నౌదుంబరభద్రపీఠం బున గూర్చున్నసమయమున.

శా॥ అన్యక్షత్రియగర్వపర్వతనుత ర్వ్యాధీశ్వరుండైనరా
జన్యశ్రేష్ఠుడు చిత్రవర్మవిహితా చారంబు దీపింపఁగా
ధన్యంబయ్యెడు మదన్వయంబని పరో ధారనుపూర్వంబుగా
గన్యాదాన మొనర్చె నైషధునకుం గల్యాణలగ్నంబునన్.

క॥ తాంబూలాంబరములు గంబళములు భూషణములు గాశేయకము
ల్దాంబూలములాదిగ మో దంబున విప్రులకొసంగె ధరణీశుఁ డొగిన్.

మ॥ కలమాన్నంబులు పాయసంబులును సాకానీకముల్గోఘృతం
బులు పచ్చళ్లు పదంశకాళిమధురా పూపంబులుం జారులున్
జవముల్దేనియలానవాలు పెరుగుల్ సంతుష్టిగా బంధుముఖ్య
డలితో భవ్యము గా భుజించిరి విభీ న్మప్రీతి నా దంపతుల్.

సీ॥ భోజనానంతరమునఁ దాంబూలసురభి
గంధమాల్యాద్యలంకారకలితుఁడగుచు
మిత్రబాంధవభృత్య సమేతముగను
సరససల్లాపములనుండు సమయమునను.

ఉ॥ హల్లకగంధులంతఁ బరిహాసములాడ్ప వరాస్యలోల్లస
త్పల్లవ సుంబకించుచును పుష్పరసంబులు మేనులందరం
జిల్లబరస్పరంబుగను జిమ్మనగ్రోవుల నింపి చిలాంపుగా
జల్లుచు బాంధవంబున వసంతములాడిరి సంభ్రమంబుగన్.

శా॥ భూపస్తుత్యుడు ధర్మరక్షణవిచా రుండైన చంద్రాంగద
క్ష్మాపాలుండు నిజాంగనామణికి మున్నష్టశ్రీవసావిచే
దాబాతాళమునందు దెచ్చినమహా ర్ఘ్యాదిదివ్యభూషామణి
శ్రేపస్రగ్వసనాదికంబు నొసగెన్ లేనవ్వి మో మొప్పగన్.

క॥ అంతట మణిభూషణహారిం దంతఘటుం ఘుమితగంధదామాన్వితమై
యొంతయు దేజంబునసీ మంతిసివిలసిల్లె సర్వమంగళపగిదిన్. అంత.

మ॥ శరజన్మప్రతిమప్రతాపనిధియా చంద్రాంగదుం డంతభా
స్వరజాంబూనదచంద్రకాంతమణి రాజత్కుడ్యభాగంబుబం ;

ఘనశిలాతలవజ్రవేదికము కనకోరువిచిత్రకుంభభా
స్ఫురతేజోమణిదీప్తమై నకయునాగారంబుఁ జేరన్వెసన్.
మ॥ తల్పతరుప్రసూనఫలగంధశుభాహుతనంయులెంటుసం
కల్పభవజ్రశాపజనకంబగులాలితహంసతూలికా
తల్పమునందు రాసుతుఁడు దక్షకరూపధరుండు మాఘనం
కల్పుఁడు విశ్రమించెకలికంకళదాంబుజభక్తియుక్తుఁడై.
క॥ అంతభవాసీవదయుగ। చింతామృతపానపరవశీకృతవిమల
స్వాంతంబునసచటికిసీ। మంతినిచనుదెంచె రతిసమాకృతి వెలయన్.
క॥ ఈవీరవతి వ్రతయును। దైవవియోగమునఁ జేసి తపపతివడసెం
గావునసీపుణ్యాంగన। సావిత్రికిబతియటంచు జనులనుతింపన్.
మత్తకోకిల॥ వచ్చియున్నతలోదరిం గుశపాణిలేచి కరంబులన్
గ్రుచ్చి కౌగిటఁ జేర్చి చెక్కిలి ముద్దుఁ బెక్కులినొక్కుచుం
మచ్చికల్గ నఖారదీయుని మాటలాడుచు చేమతోఁ
బచ్చవిల్తుని కేళికప్పుడు పైకొనందమిడుగాన్.
ఉ॥ రాజకుమారుడంతఁ బరిరంభణచుంబనబంధనంబులం
రాజితదంతఘాతనఖరక్షతముఖ్యవిమర్దనంబులం
రాజమరాళయానమధు రాధరనీరదనీలవేణినా
రాజతనూజగాడరతి రాజవినోదములుల్లసిల్లఁగన్.

వ॥ ఇవ్విధంబున నాదంపతు లన్యోన్యప్రేమాతిశయంబులం గొం తప్రొద్దు సురతానుభోగములఁ దృప్తిఁ బొంది తత్పారవశ్యమున సుఖనిద్రం జెంది ప్రభాతకాలమున మేల్కాంచి గౌరీశ్వరధ్యానపరాయణులై మంగళ స్నానాదికృత్యంబులు శివపూజావిధానంబులాదిగాఁగల కార్యకరణీయంబు లునిర్వర్తించి తదనంతరమున మధురాహారంబులసంతుష్టిఁ జెందియుండి రంత కతిపయదినంబులకు జలకాంగదుండు నిజకళత్రసమేతంబుగా గ్రమ్మ ఱనిజరాజధానియగు నిషధపురమునకుం బోవసమకట్టియున్న యన్నరేంద్ర నందనునకభిప్రాయంబెఱింగి.

క॥ విశదమగు నందులకీయ। శ్వశురుండగుచిత్రవర్మ చామాతకుఁదీ
పకలుపకనకర్ణమణిదాస్యను। దకసాహస్రాశ్వగజరథప్రకరంబుల్.
క॥ ఘనమ్మగసాత్మతనూజకు। మన్నించియమాల్యవస్త్రమణిభూషణముల్
చెన్నలరనిచ్చె నప్పుడు। గన్నులనానందబాష్పకణములుదొరఁగన్.

గీ॥ మఱియు వివిధగంధమాల్యమృగీమద కుంకుమాంబరార్ద్రిశాంతశతములు
దగసహస్రిదాసదాసీజనంబులు। గ్రామశతములొసఁగెగరుణ వెలయ.

వ॥ అనమయుంబున.

చ॥ తనగురునాజ్ఞ జేసి నిషధ ప్రభునందను వెంటవచ్చిత
జ్జనకకళత్ర బాంధవుల సన్నిధిఁజేర్చియతండు సాదరం
బునమఱలింపనాథుఁడు పుంగివునంతను దాక్షిణ్యంబునం
జనిదనుజాస్వితంబుగ రసాతలలోకముఁ జేరెగ్రిమ్మఱన్.

వ॥ తదనంతరమున జితపర్మమహీపతిచేత ననుజ్ఞాతుండై నిజకళత్రంబగుసీమంతినిదోడ్కొని చంద్రాంగదుండనేకసేనాపరివృతుండై కతిపయదినములకు నిజనగరమునకు వచ్చి శుభముహూర్తమున దూర్యరవములు భూసురాశీర్వాదస్వాదములు జెలంగ శుద్ధాంతప్రదేశముగావించి జననీజనకులకు గురుబంధుజనములకు బ్రణామంబులాదరించి వారల యాశీర్వాదములు గైకొని పరమానందమునసుఖంబుండిరంత.

సీ॥ అంతశుభాచారవైనసీమంతిని యత్తమామలకునుహాసఁ మొదవ
బంధువర్గములకుబ్రాహ్మణోత్తములకు సతిభక్తివందనంబాచరింప
నాపతివ్రతనందఱాశీర్వదించిరి సతతంబుసౌభాగ్యవతియుగాగ
మఱియునుదద్వ్రితమాహాత్మ్యమునకును లాలిత్యమునకునుశీలతకును
వినయగాంభీర్యధైర్యవివేకములకు। సకలజనములుచూచి విస్మయమునొంది
రట్లశ్వశురులుకోడలినభినుతించి। యదిమురాంగనయునిముదినించిరపుడు.

ఉ॥ ఇంటనుసిద్ధచారణులు మేదినియందుమనుష్యులున్నిని
ష్కంటకపుణ్యశీలశుభ గత్వముగల్గినదీనికల్లను
క్కంటివధూటిసాటియగు గానితధన్యులుగాకటంచు జే
ఘుంటలనై పఠింపఁగఁగా నుతికెక్కెజగత్ప్రసిద్ధిగన్,

గీ॥ లలనయిరీతి యాత్మవల్లభునిహాడి
భయమునయమును బ్రియమునుభక్తిగలిగి
స్నానజపపానభోజన శయనములను
సంతతంబునుసేంతుష్టి సలుపుచుండె.

ఉ॥ రాజతనూజమద్వ్రిత పరత్వమునంబతిగంటినంచు వి
భ్రాజితసోమవారముల రాజకళాధరుబార్వతింజగ
త్పూజితులంభజింపుచును భూసురదంపతులంముదంబునన్;

పూజలుసేయుచుండెనిల పూర్వభవార్జితపుణ్యవైఖరిన్. అంత.

సీ॥ నిషధదేశంబేలు నిర్మలాచారుండు భానుతేజుండింద్రసేనవిభుడు
ఆరాజనందనుండయ్యెజంద్రాంగదుం డతనిపట్టపుదేవియనగ వెలసి
సీమంతినీమణి సీమంతినియనంగ దీపించునీధరిత్రీతలమున
సోమవారంబుల సోమశేఖరుసోము బూజించిదంపతిపూజనల్పి
కామధేనువుకైవడి గామితార్థ। జాలములొసంగుచును సకలదిశల
యందు బేరయ్యె నపుడు రాకేందువదన । వనజదళనేత్రి యాచిత్రవర్మపుత్రి.

వ॥ అంత గొంతకాలమునకు నయ్యింద్రసేన మహీనాథుండు నిజ రాజ్యభోగసుఖములయందు విరక్తుండయి తదనంతరమున నిజకుమారుండైన చంద్రాంగదునకు బట్టముగట్టి సకలసామ్రాజ్యభారధురంధరుంగా నియమించి భార్యాసమేతుండయి వనమునకుజని యచ్చట వానప్రస్థాశ్రమమున మహాఘోరతపంబాచరించి దేహమువిడిచి భార్యాసమేతముగా దివ్యవిమానారూఢుండయి సిద్ధచారణాదులు సేవింప శివలోకమున శివసాయుజ్యము నొందిరని చెప్పినవిని పరమాశ్చర్యమునొంది శౌనకాదిమహామునులు క్రమ్మఱ సూతునకిట్లనిరి,

క॥ మామనములురంజిల్లగ । హైమవతీశ్వరపదార్చనాసాదితమా
సీమంతినీప్రభావం । బేమైననుగలిగెనేని యెఱిగింపుమొగిన్.

క॥ కొననుండి చెఱుకు మొదటికి । దినదినగామధురమైన తెఱగుననిటలా
క్షునిదివ్యచరిత్రంబులు । వినవినగామాకుమిగుల వేడ్కజనించెన్.

వ॥ అనియడిగిన నమ్మహామునులకు సూతుండిట్లనియె.

ఉ॥ వింతలుదన్మహత్త్వములు విప్రియమైవ్రతనిష్ఠసల్పుచున్
గంతువిరోధిసత్కరుణ గ్రమ్మఱలబ్ధిజేశయుయ్యెనా
నెంతపతివ్రతాతిలక మెంతటినిశ్చలచిత్తయారసీ
మంతినిసత్ప్రభావగరిమంబుగణింప దరంబెయేటికిన్.

గీ॥ అమ్మహాపుణ్యసాధ్వి మహత్త్వమొక్క-
చిత్రకథ జెప్పెద వినుండుమైత్రివెలయ
నదియుగల్యాణదాయకంబదిమనోజ్ఞ
మదిసమస్తాఘహారణమై యలరుచుండు.

వ॥ అదియెట్టిదనిన జెప్పెదనాకర్ణింపుడని సూతుండిట్లనియె.

క॥ శ్రీరాటిరాజవిభవా । ధారమగువిదర్భరాజ ధానీమణికిన్

చేరువ దొంభూరమణీ। చేరంబననొక్కయుగ్ర చేరము వెలయున్.

క॥ అంశువరమిత్రుఁడననిం। పొందగ సారస్వతుఁడన భూనుతయశులై
యుందురు భూసురులిరువురు। నందేహము లేక సకలశాస్త్రజ్ఞులునై.

సుమేధ సోమవంతుల చరిత్రము.

క॥ వరమిత్రుని ధనసతనయుండు। వరగుణ సుమేధుఁడనంగ భాసురకీర్తి
స్ఫురణుఁడు సారస్వతునకు। వరపుత్రుఁడొకండు సోమవంతుఁడనంగన్.

శా॥ ఆవిప్రోత్తమసూనులాంరుఁడొరులు దుర్వ్యాపాయులైమాత్సమే
ధావిభ్రాజితులై కృతోపనయనోద్యత్సర్వసంస్కారులై
శైవాచారకళాధురంధరులునై చంద్రార్కసంకాశులై
శ్రీవిద్యాధికులైరి వారలు పశ్చిమ్ముఖ్యులో నాజనుల్.

క॥ అకుటిలమతులయ్యిరువురు। సకలపురాణేతిహాసశాస్త్రాగమము
ల్పక్రీకటముగ నభ్యసించిరి। యకలంకవచోవిభూతి నార్యులు మెచ్చన్,

వ॥ ఇవ్విధమునం బెరుగుచు సమస్తవిద్యాప్రవీణులును వివాహస
మయోచిత తారుణ్యధురీణులునునైన కుమారులం గనుంగొని తజ్జనకులిట్లనిరి.

ఉ॥ పుత్రకులార మీరు పరిపూర్ణవయస్కులు గాననిప్పుడి
ద్దాత్రిఁ బరిభ్రమించి వసుధాతలనాథుల నాశ్రయించి సు
క్షేత్రపరిగ్రహార్థముగ జేయుఁడు యత్నము మీకును త్తమ
శ్రోత్రియులంచు నిత్తురు వసూపకరంబుల నమ్మహీపతుల్.

క॥ పదపడిపరవాదములకు। నెదురెవ్వరు లేకయుండ నింపుదలిర్పన్
జతివితిరి వేదశాస్త్రము। లిదిసమయము యాచకమున కేగుఁడు మీరల్.

గీ॥ శైశవంబాదిగా సర్వసంస్కృతులును
వ్రతములోనరించితిమి బహుశ్రుతులమైతి
మిపుడు వృద్ధులమైతిమే మేరిచిచూడ
శక్తులము గాము దేశసంచారమునకు.

క॥ మీరలు పదియేడేండ్లకు। వారలు విద్యాప్రసంగమహిమ విదర్భ
క్ష్మారమణునడిగి యర్థం। బారూఢిగ దెచ్చి పెండ్లియాడుఁడు వేగన్.

వ॥ అనిపలికిన నిజజనకుల వాక్యములకు సమ్మతించిన బ్రహ్మచారు
లైన యయ్యిరువురు బ్రహ్మచారులు విదర్భరాజసముఖమునకుఁ జనిన నమ్మ
హీనాథుఁడును బ్రత్యుత్థానపూర్వకముగా వారలం బూజించి యథార్హా
పీఠంబులఁ గూర్చుండనియోగించియుండునంత.

శా॥ ఛందోవ్యాకరణప్రతర్కఘనశిక్షాజ్యోతిషప్రక్రియా
సందర్భంబులుపన్యసింపుచును రాజశ్రేష్ఠు మెప్పించి సా
నందస్వాంతునిగా నొనర్చి వివిధామ్నాయోక్తమంత్రాళిచే
సింధూరద్విపమిశ్రితాక్షతఫలాశీర్వాదముల్ సేసినన్,
క॥ మెచ్చి నరపాలుఁడప్పుడు। మచ్చికతో ననియె నా కుమారవరులతో
నిచ్చటికి మీరలిరువురు। వచ్చుటకును హేతు వెద్ది వచియింపుఁడనన్,
గీ॥ వారలిట్టులనిరి వసుధేశ కనుఁగొనుము। విత్తవిరహితులము విప్రవరుల
మట్లుగాన నిచటికి స్మద్వివాహార్థ । మరుగుదెంచితి మిద్ధనాభికాంక్ష,
క॥ అని వారు దెలుపుడి విన। విని యా నృపకుంజరుండు విప్రాత్మజులం
గనుఁగొని యట్టని పలికెను। ఘనహాస్యరసంబు బాహ్యకమ్ము గాకుండన్,
సీ॥ విప్రనందనులార వినుఁడు నా వచనంబు విపులార్థసంసిద్ధి వెలయ మీకు
సదమలచారిత్రి చంద్రాంగదుని పత్ని సీమంతినియనంగ జెలువుగాంచి
సోమవారంబున సోమశేఖరుపూజ లాచరింపుచును నిరంతరంబు
దంపతిపూజ లత్యద్భుతంబుగ జేసి తుష్టిగా నొసగు నభీష్టధనము
గాన మీలోన నొకరలంకారుఁడు యువతి.
యొకఁడు పురుషుండుగా వేష మొనరదాల్చి
పోయి యా సాధ్వి మందిరంబున భుజించి
ధనము గొనిరండు మత్సన్నిధానమునకు.
చ॥ అని పచియించిన న్విని మహాభయమందుచు విప్రసూనులి
ట్లనిరి నరేంద్రచంద్ర విను మా మిము బోంట్లకు నిట్టులాడగా
జనకులపట్ల చేతతన సన్నిధి సద్గురు రాజులం
దనుగపట్ల ప్రయత్నుఁడగు దుర్మతి చావు చెడు సాన్వయంబుగన్.
ఉ॥ ఎన్నగ మేము భూసురకులేంద్రులము న్బహువేదశాస్త్రసం
పన్నులమిట్టి కాపటిక భాషణమర్మమెమాకుఁ గైతవ
చ్ఛన్నమనుష్యసంతతికి సాధ్వనము న్గలుషంబు వైరము న్
బన్నుగ నిందయుంగలుగు పార్థివశేఖర సత్యమారయన్,
వ॥ నరేంద్ర భవదీయ శాసనమున నిషధపురమున కట్లు పోవ నేర్తుమేము కౌటిల్యమార్గమున సంచరింపుచున్న మమ్మెవ్వరేనియు నెఱింగిన దండనార్హులమగుదుము కులశీల విద్యాగుణముల బ్రయోజనములగు లజ్జాభిమానములు దొలంగు గావున నేమిట్టి కార్యమునకుం బోవుట యు

హారంబుగాదని పలికిన నవ్విప్రకుమారుల వచనంబులాకర్ణించి వెండియు నా
భూవరుండిట్లనియె.

క. దేవగురుజనకజననీ, భూవరశాసనము గలదు పురుషులు గలరే
యేవిధమున కర్తవ్యము. గావున నాయాజ్ఞ మీరఁ గారాదు సుమీ.

క. శుభమైన నశుభమైనను, ప్రభువులు వచియించినట్టి పలుకులు విని నా
విభవంబులబ్బు నిజముగ, నభయము నమకారు నమ్మహాత్ముల కెపుడున్.

క. మీరెల్ల మదీయాజ్ఞా, ధారకులై యుండవలయు దధ్యంబనినన్
ధీరమతి సమ్మతించిరి, వారపుడు విదర్భరాజు వచనంబులకున్.

వ. ఇట్లు సమ్మతించిన యావిప్రకుమారుల యభిప్రాయంబెఱింగి
యాభూవరుండు.

క. సారస్వతసుతుఁడాగమ, పారిజ్ఞుండైన సోమవంతున కెలమి
న్నారీవేష మొనర్చెను, హారిద్రాజనవిభూషణాంబరములన్.

సీ. కటిభాగ్యమున దివ్యకౌశేయము ధరించి నుదుట గుంకుమరేఖ గుదురుపఱిచి
ప్రచురశాశింబులగు చమండలము మర్చి సొగసుగా మృదులకంచుకము దొడి
గి, నీలవస్త్రమున బెన్నెరి పేశిగ నొనర్చి ప్రవిమలంబైన పుష్పములు దురిమి
రాణింప మొలనయొడ్డాణంబు బిగియించి చెక్కిళ్ల మకరికల్ప కస్తురిదీర్చి,
కరముల రత్నకంకణాంగదము లమర
గాత్రములయందుఁ బొబ్బులకమ్మలొప్పఁ
గంఠసూత్రాదిభూషణకలితుఁడగుచు
సోమవంతుఁడు కృత్రిమభావమయ్యె.

క॥ క్షితిపతియాజ్ఞావిధమున, నతిశయసౌందర్యవంతులావిప్రులు ...
పతివేషంబులు దనరఁగ, రతికుసుమాయుధులమాడ్కి రంజిలిరొగిన్.

వ. ఇట్లు రాజానుశాసనంబున నాబ్రహ్మచారులిరువురు కృత్రిమ
దంపతివేషంబులు ధరియించి రాగయుక్తంబులవశ్యంబుగా ననుభోక్త
వ్యంబులని ధైర్యంబవలంబించి కతిపయదినప్రయాణంబుల జని చని య
ఖండిత మణికాంచనసౌధప్రాకారగోపురంబును నిజవైభవపరాభూత
గోపురంబును నగు నిషధపురంబుఁ బ్రవేశించి తత్పట్టణవిలాసంబులాలోకిం
పుచు రాజమార్గంబున నరుగుదెంచి యచ్చట నాద్దేశ సమాగత బ్రా
హ్మణవధూవరులం గావించి వారలుం దాముసు రాజమందిరద్వారంబుచే
రుచుండునంత॥

క॥ ఆవేళ జాము నారము, గావున మన్నారయగుచుఁ గౌతుకమునన్
భూవరపత్నియు నుమహో, దేవాగారంబు సొచ్చెఁ దేజంబలరన్॥

క॥ ఆసమయంబున నచటికి, భూసురముఖ్యులును మఱియు భూసురవనితల్
వేసోల్లాసముఖంబుల, నాసాధ్వీమణిని జేర నరిగిరి వరుసన్॥

గీ॥ మేదురంబుగ వాదిత్ర వాదములును
వేణువీణారవంబులు వేదనాద
ములును ఘంటాఘణత్కారములు ముఖంబు
నిస్వనంబులు దిక్కులనిండ నపుడు॥

సీ॥ కదళికా స్తంభ సంగత చతుర్ద్వారంబు పల్లవతోరణభ్రాజితంబు
హరిత రాంకవవితానాలంకృతంబును బహురంగవల్లికా భ్రాజితంబు
ఫలపుష్పమంజరీపరిమళోపేతంబు దేదీప్యమాన ప్రదీపకంబు
మణిమయంబైన కల్యాణమంటపమున
బృథులసౌవర్ణమయరత్నపీఠమునను
వెలయఁ గూర్చుండి నిషధభూవిభుని సాధ్వి
చిత్తమలరంగ పూజ సేయుచుండె॥

సీ॥ ధ్యానంబు గావించె ధరుఁ గేందుమౌళికి నావాహన మొనర్చె దైవమునకు
భద్రాసనం బిచ్చెఁ బార్వతీధవునకు నర్ఘ్యంబొసంగెఁ గాలాంతకునకు
నభిషేకములు జగత్ప్రభునకు నొనరించె వస్త్రయుగ్మము కృత్తివాసునకును
శ్రీగంధతిలకంబు శివునకు నలరించె నక్షతంబులు దగ దక్షునకును
గుందమందారబిల్వ ముకుందవకుళ, చంపకాశోకపున్నాగ జలజములను
బూజ లొనరించె రవికోటి తేజునకును, పారిడి సీమంతిని భామ సుగుణధామ॥

క॥ సౌరభ్యధూప మొనగెను, వారిధితూణీరునకును వైభవ మలరన్
నీరాజన మిచ్చె నుమా, ధ్వారము తోడను ఘనజలగ భవాంబునాథ్వపకికిన్॥

క॥ ధిషణాపతి స్థైర్యమణిమయ, చషకంబున మధుర భక్ష్య శాల్యోదనముల్
నిషధేంద్రపత్ని శివునకు, వృషభేంద్ర తురంగునకును నివేదన మొనరిచెన్॥

క॥ లక్షణవతియగు నాసతి, నక్షత్రపు హారతిచ్చె నవరత్నములన్
రక్షితలోకత్రయునకు, దక్షనుతా సహితునకును తాంబూలంబున్॥

గీ॥ వంక పావనియాచ్చిత్ర వమర వృత్తి
పుష్పములు దోయిలు ఘటించి బుధులు దాను
మంత్రపుష్పంబు లొనగిరి మహిత స్ఫూర్తి

చంద్రమౌళికి గారుణ్యసాంద్రమతికి.

క॥ మేరుశరాసనునకు బృందారకవినుతునకు సచ్చిదానందునకుం
గూరిమి బ్రదక్షిణనమ । స్కారంబులొనర్చెనపుడు గజగామినియున్.

చ॥ దురితవిపద్దశావ్యసన దుస్సహతాపభయాశుభాళిబం
ధురతరసంసృతిప్రకట దోషముల న్విదళించి ప్రోవుమీ
స్మరహర చంద్రశేఖర భుజంగవిభూషణ యంచు భక్తిన
ప్పరమపతివ్రతామణియు భావములో నదలంచెనీశ్వరున్.

చ॥ శరణు గిరీంద్రజారమణ చంద్రకళాధర కాలకంధరా
శరణు మహాత్మ హేమగిరి చాపమహేశ్వర భక్తవత్సలా
శరణు విరించివిష్ణుముఖ సన్నుతభద్రఫలప్రదాయకా
శరణు వియన్నదీధర భుజంగవిభూషణ దీనపోషణా.

చ॥ జయజయ రక్తబీజదనుజాధిప శుంభనిశుంభమర్దనీ
జయజయ ఖడ్గఖేట శరచాపగదాంకుశ శూలధారిణీ
జయజయ భోగభాగ్యజయ శాశ్వతభద్రఫలప్రదాయినీ
జయజయ యోగిమానసవ శంకరి శాంకరి విష్ణుసోదరీ.

క॥ భువనత్రాణసుధాకర! ధవళాంగ కరత్రిశూలధారణ శంభో
శివశంకర మృత్యుంజయ । భవహర మాంపాహిపాహి భక్తనిధానా.

క॥ జపమంత్ర వ్రతనిష్ఠా । తపములు సలుపంగనోప దథ్యము గభవ
త్కృపనమ్మియుండెదననా । యపరాధంబులు సహింపు మార్తశరణ్యా.

వ॥ అనిబహుప్రకారంబులం బ్రార్థింపుచు శంఖకాహళ ఘంటారవంబులు చెలంగ నానాఛత్రచామర కుముదాది రాజోపచారంబులం గొంతప్రొద్దు సేవగావించి తదనంతరంబున శివమంత్ర పారాయణమును శివపురాణశ్రవణమునుం గావింపుచున్నంత.

గీ॥ ఇవ్విధంబున నాపార్వతీశ్వరులకు
నురుతరంబుగ పూజామహోత్సవంబు
లింపుశోఁజేసి మఱి విప్రదంపతులకు
సొంపుమీఱఁగ బూజ గావింపుచుండె.

ఉ॥ రాజనిభాస్య యాసిషధ రాజకుటుంబిని భక్తిమీఱ వి
భ్రాజదుమామహేశులుగ భావన జేయుచు నైజమానసాం
భోజమునందు నిశ్చలత భూసురదంపతి భక్తి కెంతయుం

బూజలొనర్చి భస్మమయు పుష్పసుగంధములం బ్రియంబునన్.

క॥ ఆసమయంబున గృత్రిమ । భూసురదంపతులటంచు బుద్ధిదెలిసిసో
త్ప్రాసముమునమునదోపగ । నాశీమంతినియు శారినారాధించెన్.

క॥ ఒకరునిభవానిగనువే । ఱొకరునిశంకరునిగాగ నూహింపుచుదా
నకుటిలమతిబూజించెను । శుకవాణిదరస్మితాస్య శోభితయగుచున్.

క॥ వనజాక్షియిట్లుబ్రాహ్మణ । జనములకునుషోడశోప చారంబులబూ
జనములొనరించెమణీకాం । చనభాజనభోజనములు సరవినొనర్చెన్.

సీ॥ శాల్యోదనంబులుసద్యోఘృతంబులు మొలకబేడలపప్పు మోదకములు
గలవంటకంబులప్పళములువడియంబు లతిరసములువడలామువడలు
పరమాన్నములుదేనెఫలరసప్రకరంబులిడ్డె నల్పులగంబులడువములు
నూరుబిండులునల్లమూరగాయలునావ పచ్చళ్లుపెరుగులుపానకంబు
లాదిగాగలుగు భక్ష్యభోజ్యములొసంగి
భూసురేంద్రులకపుడు దాంబూలములును
దక్షిణలొసంగి యంతబ్రదక్షిణముగ
వందనములాచరించె నవ్వనరుహాక్షి, ।

శా॥ శిష్టాచారములొప్పకుండగదచా శీరత్నదపుణ్యంబుతెం
హృష్టస్వాంతయొతోడ గౌరీనిశుభశ్రీ కామ్యమైయంతటం
మృష్టాన్నంబులదృప్తిజెందిన ధరిత్రీదేవతాశ్రేణికిం
స్వేష్టార్థంబులొసంగిపిరపిమ్మట హేమాంగిలొంగన్,

క॥ తదనంతరమునసతి । మొదమునమృష్టాన్నపాన మునబరితుష్టిం
బొదలుచు బహితంబుగ । సదమలమతినుండెనపుడుసఖులరిదానున్.

వ॥ అంత దేశాంతరసమాగత బ్రాహ్మణప్రకరంబు లాదారితి య
చ్చటవసియించి మరునాడుజనివానములసంజనితంత నాకృత్రిమదంపతు
లు పరజనసందర్శనబీతులై యవరరాత్రంబున మేల్కాంచి గృహములకు న
త్వరప్రయాణమునజసుచుండి రాసమయంబున.

శా॥ శ్రీలంజిల్లగపూర్వరాత్రమున నాశీమంతినీదేవిద్వా
గౌరీశంకరులంచుజిత్తమున సంకల్పించిపూజించుటం
దారుణ్యాకృతిభూసురుండు పురుషత్వంబునివ్వసర్జించికాం
తారూపంబుధరించిలర్చెనవు డత్యాశ్చర్యముందోపగన్.

క॥ ఈరీతిని బ్రభవించిన । దారుణ్యాసతీలలామ దర్పకవిశిఖా